నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 11, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు




## ఎన్నికల శిక్షణ సమర్థవంతంగా ఇవ్వాలి

నియోజకవర్గాల్లో పటిష్ట శిక్షణ అందించాలి

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు



16లో







## పాఠశాలల అభివృద్ధికి

# నిధులు

పీఎంశ్రీ కింద 22 పాఠశాలలు ఎంపిక

రూ.20.73 లక్షలు విడుదల

పాఠశాలలకు కలగనున్న మహర్దశ

ప్రభాతవార్త, సూర్యాపేట : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టాయి. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నాయి. రోజు రోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో బలోపేతంలో భాగంగా ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో కొత్త పథకాలను ప్రవేశపెట్టి నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించి అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పాఠశాలల్లో మౌళిక వసతులను, పక్క భవనాలను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. గత రెండేండ్లుగా మన ఊరు మన బడి కింద ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలుగుతుంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది. అంతేకాకుండా మధ్యాహ్న భోజనంతో పాటు ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని సైతం అమలు చేస్తున్నారు.

2లో...



## బడ్జెట్‌పై

# మిశ్రమ స్పందన

- పేదలకు భరోసానిచ్చే బడ్జెట్...
- ప్రాధాన్యత రంగాలను పట్టించుకోలేదు
- వ్యవసాయ రంగానికి నిధుల్లో కోత విధించారు
- రైతు పేద వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది

*నల్లగొండ, ప్రభాతవార్త : ఇది పేద మధ్యతరగతి రైతులకు పూర్తి భరోసానిచ్చే బడ్జెట్.. కౌలు రైతులు రైతులే కాదన్న గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా తెలిసింది.. కౌలు రైతులకు రైతు భరోసా తో పాటు భీమ సౌకర్యం కల్పించారు..*

***నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృహాలు నిర్మాణానికి నిధులు కేటాయించారు ..***

అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కింద ఐదు లక్షల బీమా కల్పించడం హర్షించదగ్గ విషయం.. 6 గ్యారంటీలు అమలు చేసి పేదల కళ్ళలో ఆనందాన్ని చూడడమే లక్ష్యంగా బడ్జెట్ రూపొందించారు. అన్ని రంగాలకు సమ ప్రాధాన్యతనిచ్చి ప్రజా రంజక బడ్జెట్ గా ప్రవేశపెట్టారు. బడ్జెట్ పాత ముసలోనే తయారయింది.. ప్రాధాన్యత రంగాలను పట్టించుకోలేదు.. విద్యారంగానికి 15 నిధులు అన్నారు 7.5 శాతం నిధులతో సరిపెట్టారు.. వ్యవసాయ రంగానికి 7085 కోట్లు కోత విధించి వ్యవసాయ రంగానికి మేలు ఎలా చేస్తారు..! అంకెల గారడీతో అభివృద్ధి జరగదు.. ఆరు గ్యారెంటీల అమలు అనుమానమే.. బడ్జెట్ తీరు చూస్తూ ఉంటే ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా రూపొందించినట్లు అనిపిస్తుంది.. ఇలా శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన అంచనా బడ్జెట్ పై అధికార , విపక్ష పార్టీలకు చెందిన నేతల నుంచి మిశ్రమ స్పందన లభించింది..



దివ్యాంగులకు తప్పని పడిగాపులు

# స్లాట్లు.. ప్లాట్లు

గుండాల ప్రభాతవార్త: దేవుడు వరమిచ్చినా.. పూజారి ఫలమివ్వని తీరుగా మారింది దివ్యాంగుల పరిస్థితి. వైకల్యంతో బాధపడేవారికి ప్రభుత్వం అండగా నిలిచేందుకు ఆసరా పింఛన్లు, ఇతర ప్రోత్సాహకాలను అందిస్తున్నది. ఈ పథకాల ద్వారా లబ్ధిపొందాలంటే తప్పనిసరిగా అధికారులు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లను సమర్పించాల్సి ఉంటుంది. వైద్యులు వైకల్యం శాతం నిర్ధారించిన అనంతరం సదరం సర్టిఫికెట్లను జారీ చేస్తారు. ఇందులో భాగంగా సదరం శిబిరాలకు హాజరయ్యేవారు ముందుగానే మీసేవ కేంద్రాల ద్వారా స్లాట్లను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అధికారులు తక్కువ సంఖ్యలో ప్లాట్లను విడుదల చేయడంతో చాలా మంది బాధితులకు అవకాశం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



2 లో..

# పాఠశాలల అభివృద్ధికి నిధులు

మొదటి పేజీ తరువాయి

10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ సాయంత్రం వేళల్లో అల్పాహారాన్ని అందిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు ఆశించిన ఫలితాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా పీఎంశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టింది. గత సంవత్సరం ఈ పథకం అమలుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకం అమలుకు చర్యలు చేపట్టింది. ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసింది. సూర్యాపేట జిల్లాలోని మొదటి విడతగా 22 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేశారు. ఈ పథకం కింద పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు గాను రూ.20,73,963లను విడుదల చేశారు. ఈ మేరకు జనవరి 31న పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మంజూరైన నిధులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఖాతాలో జమ చేశారు. విద్యార్థుల సంఖ్య ప్రకారం కొన్ని పాఠశాలలకు రూ.75వేలు మంజూరు కాగా మరికొన్ని పాఠశాలలకు రూ.99,399లు విడుదల చేశారు. ఆధునిక పద్ధతిలో వసతులను కల్పించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశ్యం. 5 సంవత్సరాల పాటు పిఎంశ్రీ పథకాన్ని కొనసాగించనున్నారు. పాఠశాలల్లో వసతుల కల్పనకు రూ.1కోటి నిధులు ఖర్చు చేయనున్నారు. ఈ నిధులు దశల వారీగా సంవత్సరానికి కొంత మొత్తంలో నిధులు మంజూరు చేసి పనులు చేపట్టనున్నారు. సూర్యాపేట జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. పీఎంశ్రీ కింద మంజూరైన నిధులతో పాఠశాలల్లో సౌర విద్యుత్, గ్రంథాలయాలు మరుగుదొడ్లు, శుద్ధజలం అందించడం, క్రీడలను ప్రోత్సహించేందుకు గాను కావాల్సిన సౌకర్యాలు కల్పించడం, ఎల్ఈడీ విద్యుత్ దీపాలను తరగతి గదుల్లో ఏర్పాటు చేయడం, అదనపు తరగతుల నిర్మాణం తదితర సౌకర్యాలను కల్పించనున్నారు. ఈ పథకం కింద ఎంపికైన ప్రతి పాఠశాలకు 5 సంవత్సరాలలో ఆధునిక హంగులతో కూడిన సౌకర్యాలను కల్పించి ఆదర్శ పాఠశాలలుగా తయారు చేయనున్నారు. ఆత్మకూరు (ఎస్), చింతలపాలెం, గరిడేపల్లి, హుజూర్‌నగర్, చివ్వెంల, కోదాడ, అర్వపల్లి, మేళ్ళచెరువు, మునగాల, నడిగూడెం, నేరేడుచర్ల, గరిడేపల్లి, నూతనకల్, సూర్యాపేట, పెన్‌పహాడ్, తిరుమలగిరి, తుంగతుర్తి మండలాలలోని 22 పాఠశాలలను ఈ పథకం కింద ఎంపిక చేశారు. నిధులు కూడా మంజూరు కావడంతో పనులు ప్రారంభించనున్నారు. మౌళిక వసతులతో పాటు బ్లాక్‌బోర్డ్స్, చాక్పీస్‌లు, తదితర వనరులను సమర్పించుకోవచ్చు. ఈ మేరకు అధికారులు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మరింత మహర్దశ కలగనుంది. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేలా మంజూరైన నిధులు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. నిధుల మంజూరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎంసీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా స్థాయికి ఎంపికైన కొండమల్లేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు




**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 10:**
2024 ఫిబ్రవరి 28న నిర్వహించే సైన్స్ డే సందర్భంగా మండల స్థాయి చిత్రలేఖనం, పాటలు, ఉపన్యాసం, కవిత్వం వివిధ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి మాత్రునాయక్, మండల నోడల్ అధికారి, ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని, జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఈనెల 12వ తేదీన నల్లగొండలో సోమవారం నిర్వహించడం జరుగుతుందని పోటీలో పాల్గొన్నాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. చిత్రలేఖనంలో ఎ.పల్లవి, పెయింటింగ్‌లో ఎం.లిఖిత, పాటల పోటీలో ఆర్.నవ్యశ్రీ, ఉపన్యాసంలో బి.స్పందన ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయులను, విద్యార్థిని, విద్యార్థులను మండల విద్యాధికారి, మండల నోడల్ అధికారి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నాటి వెంకటేశ్వర్లు, నల్లా నరసింహ, సముద్రాల సీనయ్య, కొర్ర లోక్యానాయక్, జనార్దన్‌రెడ్డి, కళమ్మ, జగదీష్, చంద్రయ్య, నీరజ, సైదానాయక్, దేవకుమార్, అశోక్‌కుమార్, లక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మా టీచర్స్ యూనియన్ కరపత్రం ఆవిష్కరణ



**మోత్కూర్, ఫిబ్రవరి10, (ప్రభాతవార్త) :** ధర్మా టీచర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ తరపున శనివారం జిల్లా కన్వీనర్ ఎర్ర సుధాకర్ అధ్యక్షతన మోత్కూరు కేంద్రంలో కరపత్రంను హన్మంతు ముదిరాజ్‌చే ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి డిటియు రాష్ట్ర కార్యదర్శి దామర ఉపేందర్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులందరికీ డీటీయులోకి ఆహ్వానిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన ప్రత్యేక హక్కుల రక్షణ కొరకు, మన ఉపాధ్యాయుల సర్వీస్ మేటర్స్‌కు సంబంధించిన జీవోల సాధన కొరకు తెలంగాణ రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో సమూలావాత్మక మార్పులకు మనందరం కలిసి భారీ పోరాటాలకు సిద్ధమవుదామని, అంతిమంగా సమాజ హితం కొరకు ఉపాధ్యాయులుగా ఉద్యమిద్దాం అని, సమాజాన్ని ప్రగతిశీల వైపు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్లు దప్పు బిక్షమయ్య, యాదగిరి, మహేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్లాట్లు.. ప్లాట్లు

మొదటి పేజీ తరువాయి

లేదంటే సదరం స్లాట్ల కోసం అష్టకష్టాలు తప్పడం లేదని వాపోతున్నారు. అధికారులు స్లాట్లు విడుదల చేయగానే పడుతూ.. లేస్తూ.. ఆశగా మీసేవ కేంద్రాలకు చేరుకుంటున్నారు. తెల్లవారు జామునుంచే క్యూ కడుతున్నారు. దీంతో తిండీతిప్పలు లేకుండా పడిగాపులు కాసి, ఉసూరుమంటూ వెనుదిరుగుతున్నారు. అయితే నిమిషాల్లోనే స్లాట్లు పూర్తికావడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతినెలా మీసేవ కేంద్రానికి వెళ్లి.. నిరాశతో ఇంటికి రావాల్సివస్తుందని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసరా ఫింఛన్ పొందేందుకు గత కొన్ని నెలల నుంచి సదరం ధ్రువీకరణ పత్రం కావాలని స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు వెళ్తున్న స్లాట్ దొరకలేదు. ఫలితంగా దివ్యాంగులు స్లాట్‌కు కోసం నిత్యం మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొన్న అధికారులు కనికరం చూపటం లేదని పలువురు లబ్ధిదారులు ప్రభాతవార్తతో తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. ఈ సారి మాత్రం 125 కొత్తగా, 40 స్లాట్లు రెన్యూవల్ కొరకు ఇచ్చారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి స్లాట్ల సంఖ్యను పంచాలని బాధితులు కోరుతున్నారు.

# కొండమల్లేపల్లి నూతన ఎస్ఐ రామ్మూర్తి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 10:**
కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా ముత్యాల రామూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన వీరబాబు పెద్దవూర పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. నూతన ఎస్ఐ రామ్మూర్తి గతంలో నల్లగొండ, త్రిపురారం, మాడ్గులపల్లి మండలాల్లో ఎస్ఐగా పనిచేశారు. అనంతరం బదిలీపై కొండమల్లేపల్లి ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది పలువురు ప్రముఖులు నూతన ఎస్ఐ రామూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ రామ్మూర్తి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తానని అందుకు సహకరించాలని ప్రజలను, ప్రతినిధులను కోరారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైె వేళ



**పెద్దవూర, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):** విద్యార్థులు ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా, అధికారులుగా ఒక రోజు తమకు ఇచ్చిన పాత్రలను పోషించారు. శనివారం పెద్దగూడెం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నర్‌గా అనూష, విద్యా శాఖ మంత్రిగా బిందుశ్రీ, కలెక్టర్‌గా పూజిత, ముఖ్యమంత్రిగా శ్రవణ్ ఇతర పాత్రలలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల ఇన్‌చార్జ్, ఉపాధ్యాయులు రవీందర్ ఆధ్వర్యంలో అశోక్, రామాంజిరెడ్డి గౌసుద్దీన్, దేవేందర్ సుదర్శన్, అరుణ తదితరులు

# పీవీకి భారతరత్నం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎంపీపీ



**తుంగతుర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**
భారతదేశ మాజీ ప్రధాన మంత్రి తెలంగాణ తెలుగు బిడ్డ, ఆర్థిక సంస్కర్త, సాహితీ వేత్త, బహుభాషా కోవిదుడు పీవీ నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం, అలాగే వ్యవసాయ శాస్త్రవేత్త హరిత విప్లవకారుడు ఎమ్మెస్ స్వామినాథన్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం పట్ల ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తాటికొండ జన్మదిన వేడుకలు



**తుంగతుర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా రాజకీయ చైర్మన్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పుట్టిన రోజు వేడుకలు మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్ అధ్యక్షతన పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగంటి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మాసట్టి వెంకన్న, మహిళ అధ్యక్షురాలు తల్లాడ సూర్యకళ, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పోలవరపు సంతోష్, ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి, బండారు వినయ్ బండారు నాగన్న, బుద్ధ వీరయ్య, తల్లాడ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్

ప్రాజెక్టులన్నీ కేఆర్ఎంబికి అప్పజెప్పి రాష్ట్ర హక్కులను కాలరాయొద్దు
నియోజకవర్గ ఇంచార్జీ జివి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల

బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



కెతెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని, ప్రాజెక్టులన్నీ కేఆర్ఎంబికి అప్పజెప్పి రాష్ట్ర హక్కులను కాలరాయవద్దని నియోజకవర్గ ఇంచార్జీ జీవి.రామకృష్ణారావు, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డిలు అన్నారు. శనివారం బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశం లో వారు మాట్లాడుతూ దక్షిణ తెలంగాణ ప్రాంతంలో 68 శాతం మూడు జిల్లాల్లో ప్రభావం ఉంటుందన్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలంతో పాటు పలు జలాశయాలు అంతర్భాగమై ఉఆన్నయని, అవన్నీ పరిధిలోకి తీసుకు రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి అంగీకరించి, సతకం చేసి రైతుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. కెఆర్ఎంకు అప్పజెప్పడమే కాకుండా బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రాజెక్టులన్నీ కెఆర్ఎం పరిధిలోకి వెళ్తే ఈ ప్రాంత రైతులకు తీవ్ర నష్టం వాటిల్లు తుందన్నారు. రానున్న రోజుల్లో రైతులకు అన్యాయం జరగకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తిచూపేందుకే బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఛలో నల్లగొండ సభ నిర్వహించేందుకు ముందుకు వచ్చారన్నారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వచ్చి తెలంగాణ ప్రజల హక్కులను, జరుగుతున్న అన్యాయాలను కాపాడేందుకు సైనికుల్లా తరలి రావాలన్నారు. తెలంగాణ ప్రజల హక్కులను కాపాడే దమ్మూ కేసిఆర్, బిఆర్ఎస్‌కే ఉందన్నారు. సాధించుకున్న హక్కులను హరించే విధంగా కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇప్పటి వరకు దక్షిణ తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ప్రజలందరూ సమాయాత్వం కావాలన్నారు. సిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించి రెండు నెలలు కావస్తున్నా సిఎం స్థాయిని మర్చి దిగజారి మాట్లాడు తున్నారన్నారు. భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా మంచి నీటిని అందించే పథకాన్ని, 24 గంటల నిరంతర విద్యుత్ పథకాన్ని రూపుమాపుతావా, కళ్యాణ లక్ష్మీ, దళిత బంధు పథకాలను రద్దు చేస్తావా అని ప్రశ్నించారు. నల్లగొండలో ఈ నెల 13న చేపట్టిన బహిరంగ సభకు తరలి రావాలని వారు కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఉద్యమ నాయకులు జిట్టా బాలక్రిష్టారెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, మండల రైతు బంధు సమితి మాజీ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, మంచాల రవికుమార్, రవి, శ్రీనివాస్, దస్తగిరి తదితరులున్నారు.

# కొత్తపల్లి జెడ్‌పీహెచ్ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 10:



అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలోని జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డీఈవోగా సూర్యతేజ, కలెక్టర్‌గా విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులుగా నవ్య, ఎమ్మెల్యేగా నానిలు వలువురిని ఆకర్షించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు కుర్మారెడ్డి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, నసీమాసుల్తానా, సూర్యకాంతం, హేమలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను బిసి ఏ లో చేర్చాలి

ముదిరాజ్ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు నీలం సైదులు



**గుర్రంపోడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏ లో చేర్చాలని ముదిరాజ్ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు నీలం సైదులు అన్నారు. శనివారం కొప్పోల్ సెంటర్‌లో పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించిన ఆయన మీడియాతో మాట్లాడారు. ముదిరాజుల ఆర్థిక స్థితి గతులను అర్థం చేసుకొని సిఎం రేవంత్‌రెడ్డి తమ కులాన్ని బిసి ఏ లో చేర్చాలని ఆయన అన్నారు. ముదిరాజ్‌ల హక్కుల కోసం కొట్లాడిన పండగ సాయన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని ఆయన జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సర్పంచ్ బైరవోని నగేష్, వెంకటయ్య, కొట్ల సత్తయ్య, బిక్షం, నరేందర్, సాయి, తుటిపల్లి యాదయ్య, శ్రీను, హరి, మల్లయ్య, ఎడ్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పత్రికా విలేకరి అవార్డు అందుకున్న రావుల వెంకటనారాయణ గౌడ్

గుర్రంపోడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన పాత్రికేయులు, భాషోపాధ్యాయులు రావుల వెంకటనారాయణ గౌడ్, ఆలూరి కల్చర్ సోషల్ ఆర్గనైజేషన్ వారి ఉత్తమ పత్రికా విలేకరి 2024 పురస్కారాన్ని అందుకున్నారు. శనివారం హైద్రాబాద్ రవీంద్రభారతిలో ఆలూరి కల్చరల్, సోషల్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సముద్రాల వేణుగోపాల చారి, ఆలూరి కల్చరల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఆలూరి విల్సన్ సినీ నటుడు మణిచందన్, నేపథ్య గాయకుడు త్రినాదేశ్వర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని రావుల వెంకటనారాయణ, గౌడ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో తాను చేసిన విశిష్టమైన సేవలను గుర్తించి ఉత్తమ పత్రిక విలేకరి అవార్డును అందజేసిన ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



చౌటుప్పల్ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తంగడపల్లిలోని జెడ్పీ, మండల పరిషత్ పాఠశాలల్లో శనివారం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు డి.భార్గవి, పి.భాగ్యమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు డా॥జయంత్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. దివీస్ యాజమాన్యం సమకూర్చిన ఉచిత మందులను పంపిణీ చేయడంతో పాటు వారి కోసం సమకూర్చిన స్కూల్ బ్యాగులు, సైండిల్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పి.రాములు, మోటె సత్తయ్య, నర్సింగరావు, రాజేంద్ర ప్రసాద్, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

# చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

గుర్రంపోడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



పుట్టిన శిశువుకు ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అనుబంధ పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు. శనివారం మండలంలోని జిన్నాయిచింత అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వద్దిరెడ్డి మధు సుదన్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్ శశికళ తల్లులు పాల్గొన్నారు.

# బీబీనగర్ నూతన ఎస్ఐగా ఎన్.రమేష్ బాధ్యతల స్వీకరణ

బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త




బీబీనగర్ మండల నూతన ఎస్ఐగా ఎన్.రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ యుగేందర్ బదిలీపై పోవారం ఐటి కారిడార్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై బీబీనగర్‌కు రమేష్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు తమకు సహకరించాలన్నారు. చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# గుడిపల్లి నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన డి.నర్సింహులు

పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:



గుడిపల్లి పోలీసు స్టేషన్ సబ్‌ఇన్స్పెక్టర్‌గా డి.నర్సింహులు శనివారం నాడు బాధ్యతలు స్వీకరించారు, ఇక్కడ పనిచేసిన రంజిత్‌రెడ్డి కోదాడ పట్టణంకు బదిలీ కావడంతో నల్లగొండ వీఆర్‌లో ఉన్న డి.నర్సింహులు గుడిపల్లి పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరుకు అందుబాటులో ఉంటు సమస్యలను పరిష్కారించడంతో పాటు మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తాన్నారు.

# పెద్దకల్వలలో విఓ మీటింగ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దకల్వలలో విఓ మీటింగ్‌ను శనివారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా సాధికారత కేంద్రం నుంచి జెండర్ స్పెషలిస్ట్ సుచిత, స్వప్న హాజరై మాట్లాడారు. బేటీ బచావో, బేటీ పడావో ముఖ్య ఉద్దేశం, లింగ వివక్షత, భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు, హెల్ప్‌లైన్ నెంబర్, పోషక ఆహారాలు, పిసి అండ్ పిఎన్‌డిటి, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, పోక్సో చట్టం, సఖీ సేవలు తదితర వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సిఎ స్వరూప, విఒ ప్రెసిడెంట్స్, విఒఎలు ఉన్నారు.




# మాదకద్రవ్యాలకు అలవాటు పడవద్దు

*నడిగూడెం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :*

యువత డ్రగ్స్, గంజాయి తదితర మాధకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏఎస్సై జగన్నాధం అన్నారు. ఎస్పీ రాహూగ్‌హెగ్డే ఆదేశాలనుసారం శనివారం మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం, కేశవాపురం గ్రామాలలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మాదకద్రవ్యాలకు బానిసలై మంచి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. యువకులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని సమాజ అభివృద్ధికి, దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రజలకు సేవ చేయాలని అన్నారు. గంజాయి, డ్రగ్స్



అమ్మినా, కొన్నా చట్ట పరమైన తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాములపల్లి వెంకట నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం హర్షనీయం

## -సీసీఆర్ జిల్లా సభ్యుడు గద్దె రాంబాబు

*అనంతగిరి ప్రభాతవార్త:*

సంస్కరణల ఆధ్యుడు న్యాయవాది, రచయిత బహుభాషా పండితుడైన మాజీ ప్రధాని పివి నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల(సిసిఆర్) కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సూర్యాపేట జిల్లా సభ్యుడు గద్దె రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీవీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. 1938లో హైదరాబాద్ నిజామ్‌కి వ్యతిరేకంగా వందేమాతరం పాడి ఉస్మానియా యూనివర్సిటీ నుండి బహిస్కరించబడిన వ్యక్తి పీవీ నరసింహారావు



అన్నారు. 1991లో తగిన సంఖ్యాబలం లేని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్‌తో కలిసి ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి కుంటుతున్న ఆర్థిక వ్యవస్థను క్రమమైన పట్టాలు ఎక్కించిన ఘనత పీవీది అన్నారు. జర్నలిస్టుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన పీవీ దేశంలో అనేక కీలక పదవులు అధిరోహించడం, తెలుగువారు గర్వించదగ్గ విషయం అన్నారు. ఆర్థిక సంస్కరణల నుండి అను శక్తి వరకు పీవీ తనదైన శైలిలో దేశానికి సేవ చేసి పేరు ప్రఖ్యాతలు గడిచారని, అతనికి భారతరత్న ప్రకటించడం వల్ల సరైన గుర్తింపు లభించింది అన్నారు.

# ప్రజా సంక్షేమ బడ్జెట్

*నడిగూడెం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రజా సంక్షేమ బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు మాసాలలోనే ఆరు గ్యారెంటీల అమలుకు బడ్జెట్‌ను కేటాయించిందని అన్నారు. గ్యారెంటీల అమలుతో పాటు సంక్షేమ రంగాలకు పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయింపులు చేసిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పనిచేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలన్ని నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు.

# బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*




కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో నిర్వహిస్తున్న ఛలో నల్గొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోదాడ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, ఎమ్మెల్సీ రవీందర్‌రావులు అన్నారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఛలో నల్గొండకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ బహిరంగ సభకు కోదాడ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

# కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం క్లబ్ ఆడిటోరియంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు సమక్షంలో సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాయం పట్టాభి రెడ్డి, ఉపాధ్యక్షులు వేనేపల్లి సత్యనారాయణ, కార్యదర్శి బొల్లు రాంబాబు, జాయింట్ కార్యదర్శి చింతలపాటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా పసుపులేటి నాగేశ్వరరావు తదితరులను ఎన్నికల అధికారి, అడ్వకేట్ ఎస్.రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, వంగవీటి రామారావు, రావెళ్ల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో బీసీలకు పెద్దపీట వేయడం హర్షం వ్యక్తం

## -కాంగ్రెస్ నాయకులు రాయల కృష్ణ

**మునగాల ప్రభాతవార్త:** గతంలో ఎప్పుడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తూ బడ్జెట్‌లో 8వేల కోట్లు కేటాయించడం పట్ల బీసీ సంఘం నాయకులు రాయల కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం బీసీలను పట్టించుకోకుండా బీసీలకు అన్యాయం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెలలోనే బీసీలకు పెద్దపీట వేస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, పద్మావతి రెడ్డికి రాయల కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

*నడిగూడెం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :*



మండలంలోని కరివిరాల గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథ కాలను ప్రజలు వినియోగించు కోవాలన్నారు. ఎస్‌బీఐ బ్యాంకుల ద్వారా పేద ప్రజలకు ఉపయోగపడే ఇన్సూరెన్స్, సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ నాయకులు లతీఫ్, మేకల నాగరాజు, బంగారు శోభా రాణి, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, సురేందర్, రహీం,గోపి, పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

**నడిగూడెం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :** స్థానిక శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన వెజిటబుల్ దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. వివిధ రకాల కాంగాయలు, ఆకుకూరలతో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.



కూరగాయలతో కలిగే ఉపయోగాలు వాటిల్లో ఏఏ విటమిన్‌లు, ప్రోటిన్‌లు, పోషకాలు ఉంటాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసి కొనుగోలు, అమ్మకాలపై అవగాహన కల్పించారు. శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని అన్నారు. ఆకుకూరలు, కూరగాయలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించేందుకు కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బీ.సులోచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆంగ్ల అక్షరాలతో వెజిటబుల్‌డే అని కూరగాయలతో పేర్చిన తీరు ఆకట్టుకుంది.

# దాతల విరాళం

*నడిగూడెం, ప్రభాతవార్త :*



స్థానిక శ్రీకోదండ రామస్వామి దేవస్థాన పరిధిలో శ్రీసీతారామకళ్యాణ మండప నిర్మాణానికి గాను శనివారం పలువురు దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరత్నం, కే.వెంకటేశ్వర్లు తెలిపారు. సూర్యాపేటకు చెందిన మిర్యాల సుధాకర్, వజ్రమ్మ రూ.51,116లు విరాళంగా అందజేశారని తెలిపారు. అదేవిధంగా యాదా సుజాత 100 కట్టల సిమెంట్, జెల్లా కరుణాకర్ రూ.16,116, వనమా ప్రతీక రూ.15వేలు విరాళంగా అందజేశారని అన్నారు. వీరితో పాటు మరికొందరు కూడా విరాళం ఇచ్చారని అన్నారు. కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూర్యప్రకాషరావు, అప్పారావు, గణేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :** 2024 -2025 విద్యాసంవత్సరానికి గాను స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి గాను నేడు నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి గావించినట్లు ప్రిన్సిపల్ సీ.హెచ్.ధనవిజయలక్ష్మి తెలిపారు. 500ల మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144వ సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. విద్యుత్, సాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు పూర్తి గావించినట్లు పేర్కొన్నారు.



# బేటీ బచావో బేటి పడావో దేశంలో నరేంద్ర మోడీ హటావో






ఎస్ఎఫ్ఐ ఆలిండియా గర్ల్స్ కార్యదర్శి దీప్తి తాథార్

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై వివక్షత రోజు రోజుకు పెరిగిపోయాయని, విద్యార్థులు, మహిళలపై అత్యాచారాలు చేసి మానభంగాలు చేసిన వారికి జైల్లో పెట్టకుండా ఇలాంటి వారికి జైలు నుండి విడుదలయ్యేటప్పుడు బిజెపి బ్రహ్మరథం పడుతుందని నరేంద్రమోడీ బేటి బచావో బేటి పడావో అంటూనే ఆడపిల్లలపై చెప్పరాని వివక్షత చూపుతున్నారని ఎస్ఎఫ్ఐ ఆలిండియా గర్ల్స్ కార్యదర్శి దీప్తి తాథార్ విమర్శించారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ సందర్భంగా పట్టణ కేంద్రంలో విద్యార్థినీలతో ర్యాలీ నిర్వహించి క్లాక్ టవర్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అఖిల భారత గర్ల్స్ కార్యదర్శి దీప్తి తాథార్ హాజరై మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి తాళ్ళ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలలో విద్యార్థిని చాలా కాలంగా వారి హక్కుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెండింగ్‌లోఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామంటూనే విద్యారంగంలో బడ్జెట్ గొర్రెవందం లాగా పెట్టుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ గర్ల్స్ కన్వీనర్ పూజ మమత, నల్లగొండజిల్లా గర్ల్స్ కన్వీనర్ కావ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, గర్ల్స్ నాయకురాలు రేణుక స్పందన ప్రసన్న మాజీరాష్ట్ర కమిటీసభ్యులు కోట్ల అశోక్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, శంకర్, బుడిగ వెంకటేష్, రమావత్ లక్ష్మణ్, సైదానాయక్, కోరే రమేష్, సంపత్ వీరన్న రవి, జగదీష్ శివ, అంజలి, బిందు, మాధవి, దేవి, మౌనిక, ఐశ్వర్య ఉమా తదితరులు పాల్గొన్నారు.




## మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:







నల్లగొడ పట్టణంలో ముషంపల్లి రోడ్డులో గల మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ నూతన అధ్యక్షుడిగా వారణాసి రవికాంత్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా రేఖ లింగయ్య యాదవ్, కోశాధికారిగా దాసరి వెంకటరత్నంలను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన అధ్యక్ష కార్య దర్శులు రవికాంత్ శర్మ రేఖ లింగయ్య యాదవ్‌లు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన కాలనీ కమిటి సభ్యులకు ధన్యవాదాలు తెలుపారు. కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ పూర్వపు అధ్యక్షులు బోధనపు మధుసూదన్‌రెడ్డి, సభ్యులు బీరం మధుసూదన్‌రెడ్డి, పి.సైదులు, నారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, జి.లింగారెడ్డి, చల్లపర్తి శ్రీనివాస్‌రెడ్డి, పి.నర్సి రెడ్డి, ఎన్.సైదులు, ఎల్లయ్య, ఎం. వేమన్‌రెడ్డి, ఎన్ లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమావాస్య జాతర

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతినెల నిర్వహించే అమావాస్య ప్రత్యేక పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా నలుమూలలనుండే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుండి వచ్చిన అశేష భక్తుల సమక్షంలో స్వామి వారి మహామండపంలో ప్రత్యేక లక్షపూష్పార్చన ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం వేదమంత్రోఛ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ నెల 14 నుండి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటినుండే ఆలయానికి రద్దీ పెరిగింది.సంక్రాంతి నుండి రథసప్తమి వరకు స్వామి అమ్మవార్లు గుట్టపైనే భక్తులకు దర్శనిస్తారు కావున ఈ సమయంలో భక్తుల తాకిడి కూడా



ఎక్కువగానే ఉండి.గురువారం నుండి శనివారం వరకు ఆలయంలో నిద్ర చేసే భక్తులు మరియు స్వామి అమ్మవార్లనను దర్శించుకునే భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అధికారులు తెలిపారు.కార్యక్రమాలలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## సకాలంలో సిపిఆర్ తో పునర్జన్మ అందించినట్లే

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రొడ్డు మీద గుండె పోటుతో పడి ఉన్న వ్యక్తికి సకాలంలో సిపిఆర్ అందిస్తే పునర్జన్మ అందించనట్లే అని కామినేని వైద్య విద్యా కళాశాల ప్రొఫెసర్ ఆండ్ హెచ్‌ఓడి ఎమర్జెన్సీ మెడిసన్ డా॥సాయి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం కామినేని వైద్య కళాశాల సౌజన్యంతో స్థానిక బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన గుండె నిర్మాణ అవగాహన, గుండె పోటు వంటి అంశాలపై అవగాహన కార్యాక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.వయసుతో సంబంధం లేకుండా ఆడ మగ అని తేడా లేకుండా ప్రస్తుతం గుండెపోటు వస్తుందని, ఇలా వచ్చిన వారికి అత్యవసర ప్రథమ చికిత్స అందించవడమే సిపిఆర్ అని ఈ ప్రక్రియను సకాలంలో గుండెపోటు వచ్చిన వారికి అందిస్తే అది వారికి పునర్జన్మే అని ఆయన అన్నారు.ప్రతీ ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకటమ్మ, ఏ ఎస్ ఐ నర్సి రెడ్డి, డా॥సమిత్, డా॥షామిని, డా॥ శివకుమార్, డా॥రాకేష్, అడ్మిన్ హలీముద్దీన్, అస్మత్, మార్కెటింగ్ పిఆర్ఓ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూస్ స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడాలి : న్యూస్ పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలోని న్యూస్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని దాన్ని సాధించ దానికి కష్టపడాలని తెలిపారు. విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, ఆఫీసర్లుగా మారారు. ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ అలుగుబెల్లి స్పందన, పర్వతరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి,లక్ష్మణ్, ఫాతిమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయ విగ్రహ ప్రతిష్టకు రూ.25లక్షల భూరి విరాళం

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ పోటుగడ్డలో అభయాంజనేయస్వామి దేవాలయంలో 18 అడుగుల ఏకశిలా విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా శనివారం నిర్వహించిన దివ్వవాసం సందర్భంగా దేవాలయ ప్రాంగణానికి విచ్చేసిన అవనిపురం అదినేత ఒరుగంటి వంశీ తన తండ్రి కీర్తిశేషులు ఒరుగంటి రాములు జ్ఞాపకార్థం దేవాలయ నిర్మాణానికి రూ. 25లక్షల భూరి విరాళం ప్రకటించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రతిష్ఠ కోసం 48 సంవత్సరాల క్రితం తన తండ్రి అమరణ నిరాహార దీక్ష చేశారని తెలిపారు. గతంలో తన తండ్రి చేసిన పోరాట పలితం నేడు అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కన్నుల పండుగగా జరుగుతున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బండారు ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు రాజయ్య లక్ష్మణ్‌రావు, గోర్లపాటి వెంకటయ్య, గుండగోని వెంకన్న యాదవ్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ధాన్యం బియ్యం దివ్వవాసంలో సమర్పించారు. ఈ కార్యక్రమానికి పూజారి నాగరాజు శర్మ హాజరైనారు.

# ఫిబ్రవరి 16న దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

...నూనె రామస్వామి

*చందంపేట,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మోడి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న చేపట్టిన దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటియుజి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అన్నారు. శనివారం పోలేపల్లి స్టేజి వద్ద దేశవ్యాప్త కార్మిక సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ భారత్ బంద్‌ను జాయింట్ ప్లాట్‌ఫాం ఆపరేటింగ్ కేంద్ర కార్మిక సంఘాలు, రాష్ట్ర సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్‌లు, ఉద్యోగ సంఘాలు,కిసాన్ మోర్చా, జాతీయ స్థాయిలో సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినా రైతాంగ, కార్మిక, ప్రజా సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. అచ్చాదిన్ ఆయేగా, ఆత్మనిర్మాణ,భారత్ మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదం ఇచ్చిందని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామి ఇచ్చి నెరవేర్చలేదని ,కనీస వేతన చట్టం అమలు చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ,లేబర్ కోడ్‌లను కుదిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. బడా కార్పోరేట్‌లకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పజెప్పిందని, రోజురోజుకూ నిత్యావసర ధరలు, పెట్రోల్,డీజిల్ ధరలను పెంచడంతో పేద



మద్యతరగతి ప్రజల జీవితాలను అతలాకుతలమవుతున్నాయని అన్నారు. కేంద్రం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందులో రైతులు,వ్యవసాయ కార్మికులు లక్షలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ ఆర్గనైజంగ్ కార్యదర్శి .ఊలూరి వెంకటరాములు, అలముని మల్లయ్య, జిపి నాయకులు రామావత్ బొజ్జ ,నల్ల దేవరాజ్, సపవట్ ప్రశాంత్, నోముల కృష్ణయ్య, నాగిళ్ల జంగయ్య, కూన సందీప్, నాగుల ముత్యాలు, గండూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజి ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం హర్షనీయం



...బిజెవైఎం రాష్ట్ర నాయకులు నరేందర్‌రెడ్డి

*చండూరు,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

నరేంద్రమోదీ ప్రభుత్వం 2023-24 సంవత్సరంలో ఐదుగురికి భారత రత్న అవార్డులు ప్రకటించడం హర్షనీయమని రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి అన్నారు. చండూరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో భారత రత్న అవార్డు 1954లో ప్రారంభించారని,దేశంలో 53మందికి ఇచ్చి చివరగా 2019లో ముగ్గురికి ఇచ్చారని 2020నుండి 2023వరకు ఎవరికీ అవార్డులు ప్రకటించలేదని ఈ సందర్భంగా తెలిపారు. దేశ చరిత్రలో ఈ సంవత్సరం ఐదుగురికి భారత రత్న అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషమన్నారు. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన తెలుగు బిడ్డ దేశ ప్రజల కొరకు ఎనలేని సేవలు అందించిన మహనీయుడు పివి నరసింహారావుకు అవార్డు ప్రకటించడం ఆనందకరం అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు నేడు ప్రధానమంత్రి చేతులమీదుగా భారతరత్న అవార్డు అందజేసి , కుటుంబ సభ్యులను అభినందించడం జరుగుతుందని తెలిపారు. పివి నరసింహారావు మన తెలుగు రాష్ట్రాలకు మాజి ప్రధాని అని, తెలుగువాడైన పివి నరసింహారావుకు అత్యున్నత భారత రత్న అవార్డును ప్రకటించిన ప్రధాని నరేంద్రమోడికి తెలుగువారందరి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చండూరు పట్టణ ప్రధాన కార్యదర్శి పందుల సత్యంగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ఎస్‌పిఆర్ పాఠశాలలో సంవపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులు మరియు అధికారులై స్వయం పరిపాలన చేసుకుని అధికారులు, ఉపాధ్యాయులు తమ కోసం పడుతున్న వ్యయప్రయాసలను తెలుసుకుని తమ బాధ్యతలను ఎరిగి ఎంతో ఆనందోత్సాహంతో అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. విద్యార్థులు అధికారుల అనధికారుల వేశధారణలలో తమ తమ పాత్రలకు న్యాయం చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి ఏకాగ్రత, పట్టుదలతోనే లక్ష్యాలను సాధించగలరని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణతోనే జీవితంలో ఏదైనా సాధించగలమని పాఠశాల ఫౌండర్ శ్రీపతిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు విష్ణుమూర్తి, ఉపేందర్ రెడ్డి, ఉమామహేశ్వర్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యా



యులు పాల్గొన్నారు. స్వయం పరాపాలన దినోత్సవంలో ప్రిని ్సపల్‌గా కీర్తి, వైస్ ప్రిన్సిపల్‌గా శివరాం,ఎంఈఓ గా హసిత, డిఈఓగా ప్రణిత, కలెక్టర్‌గా సాయిమిధున, విద్యాశాఖ మంత్రిగా సుధాశ్రీ, ముఖ్యమంత్రిగా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



ఇటీవల అనారోగ్యంతో మరణించిన మోత్కుపల్లి మైసమ్మ కుటుంబానికి శనివారం జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, జై భీమ్ యూత్ అధ్యక్షులు నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు భూపతి మహేష్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవీందర్, భూపతి బాలకిషన్, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు మోత్కుపల్లి భానుచందర్, తాళ్లపల్లి సిద్ధులు, తాళ్లపల్లి శివాజీ, భూపతి సూర్య, తాళ్లపల్లి భరత్ కుమార్, సభ్యులు భూపతి మహేందర్, భూపతి రమేష్, తాటికాయల సిద్ధులు, మోత్కుపల్లి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైకి వినతిపత్రం అందజేసిన సమ్మక్క సారలమ్మ జాతర నిర్వాహకులు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో ఈనెల 21 నంఉడి 24 వరకు జరుగు సమ్మక్క సారక్క జాతర నిర్వహిస్తున్నందున శనివారం రాజాపేట ఎస్సై సుధాకఱన రెడ్డికి నిర్వాహకులు వినతిపత్రం అందజేశారు. జాతర కార్యక్రమంలో బందోబస్తు ఏర్పాటు కోసం దరఖాస్తు అందజేసినట్లు సమ్మక్క సారక్క ప్రతిష్టాపకులు వెంకటపురం ప్రేమలత బాలరాజు తెలిపారు.






# వార్త కథనానికి స్పందన

*నూతనకల్,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలోని రామసముద్రం చెరువు నీరు వృధా అవుతుండటంతో శనివారం వార్త దిన పత్రికలో "చెరువు నీరు వృధా" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డిఈ హరికృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ హుస్సేన్‌లు చెరువువద్దకు వెళ్లి తూముల ద్వారా వృధాగా వెళుతున్న నీటిని పరిశీలించి తూములను మూసివేయించారు. తక్షణమే అధికారులు స్పందించి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా నీరు వృధా కాకుండా తూములను మూసివేసినందుకు రైతులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

*నూతనకల్,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని బక్కహేమ్లా తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ తాత వస్రాం నాయక్ శనివారం మృతి చెందగా, వారి పార్థివ దేహానికి తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ గుగులోతు సురేందర్ నాయక్ ,మాజి జెడ్పీటిసి నర్సింగ్ నాయక్‌లు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ,ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు జలెందర్ నాయక్,తదితరులు ఉన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన డాటా ఎంట్రీ పూర్తి చేయాలి

**నాగారం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :** నాగారం మండలంలో మహాలక్ష్మి పథకం సబ్సిడీ గ్యాస్ కనెక్షన్స్ దరఖాస్తుల ఆన్లైన్ దాటా ఎంట్రీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మండల ఎంపీఓ, ఫణిగిరి గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ దారా శ్రీనివాస్ సర్వే సిబ్బందిని ఆదేశింఆచరు. శనివారం ఫణిగిరి గ్రామంలో మహాలక్ష్మి సబ్సిడీ గ్యాస్ కనెక్షన్ కోసం జరుగుతున్న డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి ఇంటికి తప్పనిసరిగా వెళ్లి సరైన సమాచారం ఆన్లైన్ చేయాలని, తప్పుగు నమోదు చేస్తే లబ్ధిదారులకు నష్టం జరుగుతుందని, జాగ్రత్తగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్‌లు పంచాయతీ కార్యదర్శి జోగునూరి జిందగిరి, అంగన్వాడీ రజిత, ఆశా వర్కర్ నాగలక్ష్మి, జీపీ సిబ్బంది వీరాచారి, మైనర్ అల్లయ్య, గోరేపాష, శ్రీను పాల్గొన్నారు.



# రామయ్యలేని లోటు కుటుంబానికి తీరని లోటు

### ...ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఒగ్గు సోమన్న

పెన్‌పహాడ్,10ఫిబ్రవరి,ప్రభాతవార్త: మండల సీనియర్ జర్నలిస్టు,టి డబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలిగంటి పుల్లయ్య తండ్రి రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన దశదిన కర్మ జ్ఞాపకార్థ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఒగ్గు సోమన్న పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రామయ్య లేని లోటు కుటుంబానికి తీరని లోటని అన్నారు. అదేవిదంగా వివిద పార్టీలకు చెందిన నాయకులు రామయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు దనియాకుల వెంకటేశ్వర్లు, సభ్యులు చట్టు వెంకటేశ్వర్లు, మీసాల నాగయ్య ,మచ్చ మహేష్, బొల్లికొండ వీరస్వామి, సుంకరబోయిన సతీష్‌లు ఉన్నారు.



**వివిద పార్టీల నాయకుల సంతాపం:**

చలిగంటి రామయ్య చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేందర్, సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి మధు, పంచాయతీ కార్యదర్శులు జానయ్య,శ్రవణ్ కుమార్, విజయ్, వేణు, తదితరులు నివాళులర్పించినవారిలో ఉన్నారు.

# అల్లుకున్న నిర్లక్ష్యం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: చిట్యాల మండలంలోని పిట్టంపల్లికి గ్రామానికి వెళ్ళే దారిలోని నోష్ పరిశ్రమకు వెళ్ళే మూలమలుపు వద్ద విద్యుత్ స్తంభం పైకి పిచ్చి మొక్కలు తీగలు అల్లుకొని ప్రమాద కరంగా మారాయి. దారి ప్రక్కనే ఉన్న ఈ స్తంభం పరిసరాలు పిచ్చి మొక్కలతో ఉన్నాయి. ప్రమాదం జరగకముందే అదికారులను స్పందించి విద్యుత్ స్తంభం చుట్టూ పిచ్చి మొక్కలను, తీగలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.



# కనీస వేతనాల అమలుకు బడ్జెట్ కేటాయింపులు చేయాలి

### ..సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్,10ఫిబ్రవరి,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్ పరిశ్రమలలో పని చేసే కార్మికులకు గత ప్రభుత్వం వేతన సవరణ బిల్లును అమలు చేయకుండా 10ఏండ్లు గడిపిందని , కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం షెడ్యూల్ పరిశ్రలఅ 5 ఏండ్లకోసారి వేతన సవరణ జీవోను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. 2024-25 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మిక సంక్షేమానికి నిధులు కేటాయింపులు చేయకపోవడం అన్యాయమన్నారు. అసంఘటిత రంగంలో పని చేసే హమాలి,భవన నిర్మాణ రంగ, ట్రాన్స్‌పోర్టు కార్మికులపట్ల ఈ బడ్జెట్‌లో కనీసం కనికరం సానుభూతి కూడా చూపకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఆశ ,అంగన్వాడీ , గ్రామ పంచాయతీ కార్మికులకు ,మధ్యాహ్న భోజన కార్మికుల కష్టానికి ఫలితం ఈ బడ్జెట్‌లో ఎక్కడ ఉందో చూపించాలని ఆయన కోరారు. ఈ ప్రభుత్వంలోనైనా కార్మికుల కష్ట జీవుల పటల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ,అసెంబ్లీ శాసన సభ సమావేశాలు ముగిసేనాటికి రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు తీపి కబురు వినిపించాలని అన్నారు.ప్రభుత్వ ఆరు గ్యారెంటీలలో రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మిక రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నెమ్మాది కోరారు.



# పూలమాల వేసి నివాళులర్పించిన బొజ్జ చిన్నవెంకులు

కేతేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలో గుడివాడ గ్రామంలో సింగిల్ విండో డైరక్టర్ కోనేటి భద్రయ్య వయసు 80 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్నవెంకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రయ్య కేతేపల్లి సహకార బ్యాంకులో సుదీర్ఘకాలం పాటు సింగిల్ విండో డైరక్టర్‌గా కొనసాగి సేవలందించినటువంటి వ్యక్తి అని ఇలాంటి వ్యక్తి మరణించడం చాలా బాధాకరం అని భద్రయ్య మృతికి సంతాపాన్ని వారి కుటుంబానికి సిపిఎం పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య, సిపిఎం పార్టీ నాయకులు లకపాక రాజు,గోలి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నిడమనూరు, నవంబరు 09, ప్రభాతవార్త: మండలంలోని వెనిగండ్ల గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వచ్చిన సీసీ రోడ్డు పనులను జడ్పీటీసీ రామేశ్వరి మట్టారెడ్డి, స్పెషల్ ఆఫీసర్, మండల రెవెన్యూ అధికారి సునిత శనివారం ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంకతి సత్యం, టీపీసీసీ డెలిగేట్ ముంగి శివ మారయ్య, మండల కాంగ్రెస్ నాయకులు కొండ శ్రీనివాసరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి సత్యనారాయణ, వెనిగండ్ల పీఏసీఎస్ డైరెక్టర్ పోలె రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాదె సుధాకర్, తిరుమల్‌యాదవ్, తంగిరాల కృష్ణయ్య, పోలె ప్రసాద్, గాదె రాజు, గాదె సైదులు, యడవెల్లి నాగేశ్వర్‌రావు, ముదిగొండ నరసింహ, సాంబయ్య, నాగయ్య, నరేందర్, సుదీర్, పురుషోత్తం, భిక్షం, సురేందర్, అరవిందు, యాదయ్య తదితరులు ఉన్నారు.



# గృహజ్యోతి పథకం అర్హత పత్రాలు స్వీకరిస్తున్న విద్యుత్ సిబ్బంది

కేతేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



కేతేపల్లి మండల కేంద్రంలో గృహజ్యోతి పథకానికి ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారి నుండి అర్హత పత్రాలను విద్యుత్ సిబ్బంది స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ గాబ్రియేల్ మాట్లాడుతూ ప్రజాపాలనలో గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్న వారు కరెంట్ బిల్, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ప్రజాపాలన దరఖాస్తుల జిరాక్స్‌లతో పాటు సెల్ నెంబర్‌ను తమ విద్యుత్ సిబ్బందికి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్‌మెన్ రఫి, జూనియర్ అసిస్టెంట్ యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీరం జాన్‌రెడ్డి, అల్లుబెల్లి యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

# ఈ నెల 16న జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్‌కు జిపి యూనియన్ మద్దతు

పెన్‌పహాడ్,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:



ఈ నెల దేశవ్యాప్తంగా జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్‌లో గ్రామ పంచా యతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొంటున్నట్లు యూనియన్ ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులతో మాట్లా డుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కనీస వేతనం 21వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని,ఇప్పుడు గ్రామ పంచా యతీ కార్మికులు కోరుకున్న ప్రభుత్వమే అధికారంలోకి వచ్చిందని వెంటనే అసెంబ్లీ సమావేశంలో పెండింగ్ వేతనాలు విడుదల చేసి కనీస వేతనాలు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వ గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ఉదాసీ నంగా ఉందని, ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని అన్నారు. ఈ సమా వేశంలో మట్టయ్య, లింగమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ, పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంటు టికెట్ చెవిటి వెంకన్నకు ఇవ్వాలి

### ... మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సైదులు గౌడ్

నూతనకల్,10ఫిబ్రవరి,ప్రభాతవార్త: భువనగిరి పార్లమెంటు టికెట్‌ను బిసి బిడ్డ అయిన చెవిటి వెంకన్న యాదవ్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకూరి సైదులు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతుబిడ్డ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం అడ్డుపెట్టి నిరంతరం



ప్రజా సమస్యల కొరకై ,ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న చెవిటి వెంకన్న యాదవ్‌కు ఎంపి టికెట్‌ను కేటాయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పాల్వాయి పరశురాములు, శ్రీధర్, మిరియాల వెంకట్, పాల్వాయి కార్తీక్, దిలీప్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యవతకు క్రికెట్ కిట్ల పంపిణీ

**చందుర్తి, ప్రభాతవార్త.** చందుర్తి మండల కేంద్ర యువతకు శ్రీ లక్ష్మి సూపర్ మార్కెట్ యాజమాని బొసెట్టి భాస్కర్ క్రికెట్ కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో మరింత రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




# కృష్ణా జలాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలి

- మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లా రైతులకు నష్టం కలిగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణానది ప్రాజెక్టలన్నింటినీ కెఆర్‌ఎంబికి అప్పగించి సాగర్ ఆయకట్టు రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఈరోజు పట్టణంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ అసెంబ్లీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత పద్ధతుల వలన కృష్ణా ప్రాజెక్ట్‌లు కేంద్రం పరిధిలోకి వెళ్లాయని, వాటిని సాధించుకునే క్రమంలో అధినేత కెసిఆర్‌తోకలిసి పార్టీ నాయకులు, సాగర్ ఆయకట్టు రైతాంగం పోరుకు మరో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో హుజూర్‌నగర్‌లో పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రక్షాళన ఉంటుందని, ఉద్యమ కారులకు, పార్టీ సీనియర్ నాయకులకు పార్టీ తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. కార్యకర్తలు అధైర్యపడకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్‌ఎస్ కార్యకర్తలపై దాడికి పాల్పడే విధంగా వారి నాయకులను ప్రోత్సహిస్తుందని కార్యకర్తలు మనోధైర్యంతో ఉండాలని, ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగి కూలిపోవడం ఖాయమన్నారు. రానున్న పార్లమెంట్ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 13న కెసిఆర్ అధ్యక్షతన జరిగే ఛలో నల్లగొండ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం ఛలో నల్లగొండ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నియోజకవర్గ అసెంబ్లీ ఇంఛార్జ్ చంటి క్రాంతికిరణ్ మాట్లాడుతూ ..నాడు నీళ్లకోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ నీళ్ల కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని, రాష్ట్రం పచ్చగా సుభిక్షంగా ఉంటే కాంగ్రెస్ వాళ్లకు నచ్చుడంలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలు తీర్చే పరిస్థితిలో లేదని అన్నారు. నల్లగొండ సభను విజయవంతం చేయాల్సిందిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, సర్పంచ్, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు,మండల పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం



**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 10:** హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వత్మశంకరయ్య, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్లపై అవిశ్వాసం పెట్టాలని హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శనివారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు అన్ని వార్డులలో ప్రధానంగా ఉన్నాయన్నారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వ్యక్తిగత కారణాలతో ఉన్నందున మున్సిపాలిటీ నందు సమావేశాలు ఏర్పాటు చేయక సుమారు 4నెలల అయిందని, సాధారణంగా ప్రతి నెల మున్సిపాల్ సమావేశం ఏర్పాటు చేయాలని, దీనివల్ల మున్సిపాల్ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయనందున ఎక్కడి సమస్యలు అక్కడే ఉండి ఖలన మొత్తం అస్థవ్యస్థమైందని వినతి పత్రంలో పేర్కొన్నారు. తక్షణమే చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మాణం పెట్టాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, 3వ వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్, 6వ వార్డు గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, 7వ వార్డు పిల్లి చంద్రకళఅంజనేయులు, 8వ వార్డు దీపావత్ ప్రసాద్‌నాయక్, 9వ వార్డు తక్కెళ్లపల్లి ఎల్లమ్మలతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, యువజనకాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్, తక్కెళ్లపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు నిబంధనలు మార్పు
# రుణమాఫిపై త్వరలో మార్గదర్శకాలు

**చండూరు, 10ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



అధికారంలోకి వస్తే ఒకేసారి రైతుల అప్పులు అన్నీ మాఫీ చేస్తామని ప్రకటించామని, అందుకు తగ్గట్టుగానే విధివిధానాలు ఖరారుపై కసరత్తు జరుగుతుందని, త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించారు ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క. 2లక్షల రుణమాఫికి సంబందించి త్వరలోనే కార్యాచరణ చేపడతామని వెల్లడిం చారాయన. ఇచ్చిన మాటకు కట్టుబడి , త్వరలో మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.అదేవిదంగా రైతుబంధు పథకం ముఖ్య ఉద్దేశం గత ప్రభుత్వంలో తప్పుదారిపట్టిందన్నారు.రైతుబంధు పథకం పేరుతో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కొనిపెట్టుకున్న భూములకు కూడా రైతుబంధు డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు రోడ్డు ఉన్న భూములకూ రైతుబంధు పథకం కింద డబ్బులు వేయడం జరిగిందని,అర్హులైన రైతులకు పెట్టుబడి సాయం కంటే భూస్వామ్య రైతులు,వ్యాపారులకు ఎక్కువగా లబ్దిజరిగిందన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను సరి చేస్తూ త్వరలో రైతుబంధు పథకంలో కొత్త నిబంధనలు విధి విధానాలు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. రైతుబంధు కొత్త నిబంధనలు వచ్చిన వెంటనే ఎకరాకు 15వేల రూపాయలు వేస్తామని బట్టి విక్రమార్క స్పష్టం చేశారు.కౌలు రైతులకు కూడా రైతుబంధు సాయం అందేలా విధివిధానాలను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు మంత్రి బట్టి విక్రమార్క.కౌలు రైతులకు రైతు భరోసా సాయం అందించడానికి మార్గదర్శకాలు తయారు అవుతున్నాయని త్వరలోనే విడుదల చేస్తామని వివరించారు.రైతులు, కౌలు రైతులకు పంట బీమాలో కొత్త విధివిధానాలు తీసుకొస్తామని పశ్చిమ బెంగాల్ తరహా పథకాన్ని అధ్యయనం చేస్తున్న వివరించారు.

# అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి అవినీతి సొమ్మును వెలికితీసి నిరుపేదలకు పంచాలని ఇల్లందు మాజీ ఎ మ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. శనివారం నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులలో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణకమిటీవేసి విచారణ జరిపించాలని, స్థానిక పరిశ్రమలలో 70శాతం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, నిరుపేదలకు సర్వేనెం.243, 244 ప్రభుత్వ భూమిలో 12 6 గజాల స్థలం కేటాయించి రూ.5లక్షలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు జరిగాయని, ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత కోల్పోయి అవినీతి జరిగిందని, అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ కమిటి వేసి విచారణ జరిపించాలని, అదేవిధంగా గత 8సంవత్సరాల నుండి నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో సర్వేనెంబర్ 243, 244 ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే గత ప్రభుత్వం ఆ గుడిసెలు కూలగొట్టి వారిపై కేసులు పెట్టి ఇబ్బ ందులకు గురిచేసిందన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి పేదవానికి 126 గజాల ఇంటి స్థలం కేటాయించాలని కోరారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం స్పందించి తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనిఎడల మా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పార్టీ రాష్ట్ర సెక్రటరీ సభ్యులు గోపినపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, పార్టీ డివిజన్ కన్వీనర్ పల్లన్న, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సయ్యద్, పివైఎల్ జిల్లా నాయకులు కరుణాకర్, పివోడబ్ల్యు సత్యక్క, పావని, గోపి, మాలాంబి, లక్ష్మి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హక్కులను హరించివేస్తే సహించేది లేదు : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల



**చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో తెలంగాణ హక్కులను హరించే విధంగా సిఎం రేవంత్‌రెడ్డి కృష్ణా ప్రాజెక్టును కెఆర్‌ఎంబికి అప్పగించడం దారుమణి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక జయశ్రీ గార్డెన్స్‌లో బిఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కెఆర్‌ఎంబికి అప్పగించడాన్ని నిరసిస్తూ బిఆర్‌ఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వంలో ఈ నెల 13న నల్లగొడంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. బహిరంగ సభ ఇంచార్జ్ శ్రీధర్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల హక్కులను సాగునీటి వ్యవస్థను దెబ్బతీసేలా కుట్ర పన్నుతుందన్నారు. వారి కుట్రలను నల్లగొడం వేధికగా తిప్పి కొట్టాలన్న లక్ష్యంతో సభ ఏర్పాటు చేశామని, అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సింగిల్‌విండో అధ్యక్షులు చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశం, ఢిల్లీ మాధవరెడ్డి, బొంగు జంగయ్యగౌడ్, ఊడుగు మల్లేశం, బొడిగె బాలక్రిష్ణా, పరమేష్, దయాకరాచారి, బాలరాజు, నర్సింహా, కృష్ణయ్య, బాలరాజు, సతీస్ తదితరులున్నారు.

# విశ్వకర్మ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**17న గ్రామ సభలు చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**




**ప్రభాతవార్త సూర్యాపేట:** జిల్లాలో విశ్వ కర్మ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విశ్వకర్మ పథకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామీణ ప్రాంతంలో ఈ పథకాన్ని ఎక్కువగా తీసుకెళ్లాలని, ఆ దిశగా ఈనెల 17న గ్రామ సభలు ఏర్పాటు చేసి పథకం అవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిటీ సభ్యులు, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీఈఓ సురేష్, జిఎం పరిశ్రములు తిరుపతయ్య, డిపిఓ యాదయ్య, ఎల్‌డిఎం బాపూజీ, కమిటీ సభ్యులు బోబ్బా బాగ్యా రెడ్డి, సలిగేంటి వీరెందర్, అక్కిరాజు యస్వంత్, ఏఎం శ్రీచరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చేతగానితనం వల్లే కెఆర్ఎంబికి ప్రాజెక్టుల అప్పగింత



**ప్రజలు అన్ని విషయాలు అర్థం చేసుకోవాలి**
**రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవాలి,మేధావులు మౌనం వీడాలి**
**మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

**దేవరకొండ,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:** శ్రీశైలం,సాగర్ ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించడం వల్ల నల్లగొండకు తీవ్ర నష్ట జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నేతలతో చలో నల్లగొండ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ కృష్ణా జలాల పంపిణిని కెఆర్ఎంబికి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించడంవల్ల ఎడమ కాల్వ రైతాంగం మళ్లి తిరోగమనం అయ్యేలా పరిస్థితి వచ్చిందని వాపోయారు.సాగర్ డ్యామ్ కేంద్ర బలగాల చేతికి పోయాయని,మనల్ని అడుగు కూడా పెట్టనియ్యడంలేదని ఇది కాంగ్రెస్‌వాళ్లు చేసిన నిర్వాహకం అన్ని ధ్వజమెత్తారు. కృష్ణా జలాలపై కేంద్రం పెత్తనంతో ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, పాలమూరు జిల్లాలలు సాగు, తాగునీటి కొరకు కేంద్రం అనుమతి కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కెసిఆర్ పదేళ్లుగా ప్రాజెక్టులను కాపాడుకుంటూ వచ్చారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలు గడవకముందే ప్రాజెక్టులకు కెఆర్ఎంబిలకు అప్పగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నుండి ఏదో ఆశించే కాంగ్రెస్ ప్రాజెక్టులను అప్పజెపుతున్నదని ఆరోపించారు.చలో నల్లగొండ సభకు నియోజకవర్గం నుండి 10వేల మందికి పైగా బిఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బహిరంగ సభ ఇన్చార్జ్ పన్యాల భూపతి రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్,వాడిత్య రమేష్, హన్మంత్ వెంకటేష్‌గౌడ్,పిఏసిఎస్ చైర్మన్‌లు ముక్కమల బాలయ్య తుం నాగార్జున రెడ్డి, మాదవరం శ్రీనివాస్‌రావు, జెడ్పీటిసి సలహాదారు మారుపాకుల సురేష్, గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి,దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ముత్యాల సర్వయ్య, లోకసాని తిరుపతయనయ, వెలుగురి వల్లపురెడ్డి, రాజినేని వెంకటేశ్వర్‌రావు, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, ఏర్పుల గోవింద్, దొందేటి మల్లారెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్ ,గోపిడి కృష్ణారెడ్డి ,ఉజ్జయిని నరేందర్‌రావు, జంగారెడ్డి,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తి దారుల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**కట్టంగూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**కట్టంగూర్ మండల పరిధిలోని అయిటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగాదేవిగూడెం శివారులోని రైతు ఉత్పత్తి దారుల కంపెనీ శనివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పరిశీలించచారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహిస్తున్న నిమ్మకాయ, కూరగాయలు మార్కెటింగ్ విధానం, నిమ్మకాయ ఒరుగుల తయారీ విధానం, కస్టమ్ హైరింగ్ సెంటర్, సోలార్ కోల్డ్ రూమ్, ఇన్ పుట్ షాపులో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు చేస్తున్న విధానంను పరిశీలించారు. అదేవిధంగా భవిష్యత్ లో చేయబోయే నిమ్మకాయ పచ్చడి, నిమ్మకాయ జ్యూస్, నిమ్మకాయ పీల్స్ తయారీ గురించి జిల్లా కలెక్టర్లు సుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ అన్ని డిపార్ట్మెంట్లు కలిసి ఇక్కడ కట్టంగూర్ యఫ్.పి.ఓ లో చేస్తున్నా విధానం బాగుందని,, జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఉన్న అవకాశాలు మీకు ఇస్తాం అని అన్నారు, దీనితో పాటు కూరగాయలు, పండ్లు వ్యర్థాలతో ఎరువులు తయారీపైన ద్రుష్టి పెట్టాలని సూచించారు, ఈ యఫ్.పి.ఓ జిల్లాలోని అన్ని యఫ్.పి.ఓ లకు మోడల్ గా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా వ్యవసాయం అధికారి శ్రవణ్ కుమార్, జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి సంగీత లక్ష్మి గారు, జిల్లా డిఆర్డిఓ కాలిందిని, జిల్లా నాబార్డ్ ఎడియం వినయ్ కుమార్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రమిక్ , నకిరేకల్ ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్, ఎంపీడీవో ఫొరెండ్ల సునీత, యం.పి.ఓ. మహ్మద్ అథర్ పర్వేజ్, మండల వ్యవసాయ అదికారులు శ్రీనివాస్, గిరిప్రసాద్ , జానిమియా, కట్టంగూర్ యఫ్.పి.ఓ అడ్వైసర్, నల్గొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహా రెడ్డి, కట్టంగూర్ యఫ్.పి.ఓ చైర్మన్ చొగోని సైదమ్మ గారు, ఐఆర్డీయస్ చైర్మన్ రమేష్ , యఫ్.పి.ఓ డైరెక్టర్లు నంద్యాల అనంత రెడ్డి, బోల్లేపల్లి శేఖర్, పాల్వాయి లింగారెడ్డి, ధర్మారెడ్డి రైతులు పాల్గొన్నారు.




## హుజూర్‌నగర్ సిఐగా చరమందరాజు, ఎస్ఐగా ముత్తయ్య



సిఐ చరమందరాజు



ఎస్ఐగా ముత్తయ్య

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ సిఐగా చరమందరాజు బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లాలో జరిగిన సిఐల బదిలీలలో భాగంగా డిజిపి ఆఫీస్‌లో వెయిటింగ్‌లో ఉన్న ఆయన శనివారం బదిలీలో భాగంగా హుజూర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక ్టర్‌గా బదిలీపై రానున్నారు. హుజూర్‌నగర్ సిఐగా పనిచేస్తున ్న రామలింగారెడ్డి సె ్పషల్ బ్రాంచ్ సిఐగా సూ రా ్యపేటకు బదిలీ అయ్యారు. అలాగే హుజూర్‌నగర్ ఎస్ఐగా పని చేస్తున్న హరికృష్ణ బదిలీపై డీఎస్పీ ఎస్ఐగా సూర్యాపేటకు బదిలీ కాగా ఆయన స్థానంలో సూర్యాపేట రిజర్వ్‌డ్‌లో ఉన్న జి.ముత్తయ్య హుజూర్‌నగర్ ఎస్ఐగా బదిలీ అయ్యారు.

## పోచంపల్లి నూతన ఎస్సైగా కే.భాస్కర్‌రెడ్డి



**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** భూదాన్ పోచంపల్లి నూతన ఎస్ఐగా కె.భాస్కర్ రెడ్డి నియంవింతంలయ్యారం. అదేవిధంగా ఇటీవల ఎస్ఐ విక్రమ్ రెడ్డి బదిలీ కాగా. తాజాగా ప్రస్తుతం పనిచేస్తున్న సురేష్ కుమార్ కూడా పోచారం పోలీస్ స్టేషక్ బదిలీ అయ్యారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వాహనదారులు, వ్యాపారస్తులు సహకరించాలి

**-ఎస్ఐ మహేందర్ లాల్**



**వలిగొండ ప్రభాతవార్త:** వలిగొండ పట్టణంలోని ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వాహన దారులు, వీధివ్యాపారస్తులు, వ్యాపారస్తులు సహకరించాలని వలిగొండ ఎస్ఐ డి.మహేందర్ లాల్ అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికం కావడంతో ఇబ్బందులు ఎదరువుతున్నందున ఎస్ఐ పట్టణంలో ఆటోడ్రైవర్లతో, వీధి వ్యాపారులతో, తోపుడు బండ్ల వ్యాపారస్తులతో మాట్లాడి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఉండేలా తోపుడు బండ్లను వెనుకకు జరుపుకోని సహకరించాలని, ఆటో డ్రైవర్లు మాత్రం ఒకే ఒక్క ఆటోను సీరియల్ కోసం నిలుపుకోవాలని సూచించారు. తప్పని సరిగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా సహకరించాలని, లేనియెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. పట్టణంలో రోజు గస్తీ నిర్వహించడం, వాహనాల తనిఖీ ట్రాఫిక్ క్లియర్ కోసం నిరంతరం నిఘా పెంచుతామని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడుపవద్దని, అపరిచిత వ్యక్తులు తారాసపడితే 100 నెంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం అందించాలని అన్నారు.



# నిర్ణీత సమయంలో అనుసంధాన ప్రక్రియను పూర్తి చేయాలి

## -తహశీల్దార్ హరిబాబు



*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్‌పై రాయితీ పొందేందుకు వినియోగదారుల వివరాల సేకరణలో భాగంగా శనివారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు, రాయినిపాలెం, శ్రీనివాస్‌నగర్, తుంగపాడ్ గ్రామాల్లో గ్యాస్ సిలిండర్ల వినియోగదారుల నుండి వివరాల సేకరణ ప్రక్రియను తహశీల్దార్ హరిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వివిధ గ్యాస్ ఏజెన్సీల పంపిణీ సంస్థలు అందించిన గ్యాస్‌ల వివరాలతో పాటు సమగ్ర సమాచారంతో పారదర్శకంగా నమోదు ప్రక్రియను వేగవంతం చేసి త్వరతగా పూర్తి చేయాలన్నారు. గ్యాస్ కనెక్షన్ నెంబర్ల సేకరణలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, అశా కార్యకర్తలు సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. డాటా ఎంట్రి అపరేటర్లు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన ప్రక్రియను పూర్తి చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శులు పుల్లారెడ్డి, గజ్జల అనితారెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# కౌన్సిల్ సభ్యుడిగా శ్రీనివాస్‌రావు నియామకం

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



జాతీయ రహదారుల భద్రత కౌన్సిల్ సభ్యుడిగా మిర్యాలగూడకు చెందిన సీనియర్ న్యాయవాది గూడూరు శ్రీనివాస్ రావును నియమిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రీజనల్ అధికారి బోధక్‌కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ రవాణా, రహదారులపై జరిగే భూసేకరణ, ప్రమాదాలు వంటి కేసులను ప్రభుత్వం తరపున వాధించేందుకు తెలంగాణ రాష్ట్ర రీజియన్ నుండి 12మందిని నామినేటెడ్ చేయగా అందులో శ్రీనివాస్‌రావును నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున న్యాయస్థానంలో వాదనలను వినిపించేందుకు తనపై నమ్మకం ఉంచి కౌన్సిల్ సభ్యుడిగా నియమించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్‌రావు నియామకం పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, పవన్‌కుమార్, మల్లేష్, రాజశేఖర్, మట్టయ్య, మంజునాథ్, శ్రీనివాసచారి, గంగ భవాని, శ్రీదేవి తదితరులు అభినందనలు తెలిపారు.

# తాండ్రకుమార్ వర్ధంతి సభను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

ఎంసిపిఐయు పొలిట్‌బ్యూరో సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తాండ్రకుమార్ ద్వితీయ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఎంసిపిఐయు జిల్లా కమిటీ అధ్వర్యంలో కరపత్రాన్ని శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య, కార్యదర్శి సైదమ్మ, రాష్ట్ర కమిటి సభ్యులు కాశీ, గోపిలతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 93శాతం ఉన్న బహుజన ప్రజానీకానికి రాజ్యాధికారం కావాలని అణగారిన ప్రజల పక్షాన ఉండి పోరాటం చేసిన కమ్యూనిస్టు నాయకుడు తాండ్రకుమార్ అన్నారు. ఈనెల 14న మియాపూర్‌లో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) జిల్లా నాయకులు వీరయ్య, సత్యం, భరత్, కిరణ్, లింగమ్మ, జ్యోతి, సుందర్, సందీప్, నాగరాజు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.




# పిచ్చికుక్కల స్వైరవిహారం.. పలువురికి గాయాలు

*జంకుతండా(మిర్యాలగూడరూరల్), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం జంకుతండాలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పెద్దలు, పిల్ల లపై దాడులకు పాల ్పడుతు న్నాయి. పలువురు తీవ్రగాయ ాలతో అసుప ్త్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో అ గ్రామ ప్రజలు తీవ్ర భయ ందోళనకు గురవుతున్నారు. మూడు రోజుల క్రితం ధనావత్ సైద ాకుమారుడు సాగర్‌పై దాడి చేసి కర వగా, శనివారం మెరావత్ నెహ్రూ భార్య, కుమారిని ఇంట్లో పనులు చేసుకుంటుండగా కుక్కలు అకస్మాత్తుగా వచ్చి కరవడంతో గాయాల పాలైయ్యారు. దీంతో ఈ తండాలో ఏ వైపు నుండి వచ్చి పిచ్చి కుక్కలు దాడి చేస్తాయోనని ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రోడ్డు వెడల్పు నిర్మాణ పనులపై అధికారులు అవగాహన కల్పించాలి

## -మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలో చేపట్టిన రోడ్డు వెడల్పు నిర్మాణ పనులపై ఇళ్ల యాజమానులకు అధికారులు అవగాహన కల్పించాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. శనివారం సాగర్ రోడ్‌లో జాతీయ రహదారుల సంస్థ అధ్వర్యంలో కోదాడ-జడ్చర్ల హైవే నిర్మాణంలో భాగంగా జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు దుకాణ, ఇళ్ల యజమానులు తమ ఇళ్లు, దుకాణ సముదాయాలు ఎన్ని అడుగులు కోల్పోతామో అనే భయాందోళనలను చైర్మన్ ముందు వెలిబుచ్చారు. స్పందించిన అయన ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, నిబంధన మేరకు రోడ్డు ఎన్ని అడుగులు వెడల్పు చేస్తున్నారు అనే విషయం మిర్యాలగూడ పట్టణ ప్రజలకు తెలియజేయాల్సిందిగా కోరారు. రోడ్డు వెడల్పు జరగడం వలన పట్టణ ప్రజలకు, షాపుల యాజమానులకు కూడా సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, డిఈ సాయిలక్ష్మి, ఎఇ అసీమ్‌బాబా, నాయకులు గోవింద్‌రెడ్డి, అమృతం సత్యంలున్నారు.



# సిఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



సంత్‌సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించడం పట్ల ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్దునాయక్ అధ్వర్యంలో రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగు, మాన్య, సీతారాం, బాలు, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన డాటా ఎంట్రీ పూర్తి చేయాలి



*నాగారం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :*

నాగారం మండలంలో మహా లక్ష్మి పథకం సబ్సిడీ గ్యాస్ కనెక్షన్స్ దరఖాస్తుల ఆన్లైన్ డాటా ఎంట్రీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మండల ఎంపీఓ, ఫణిగిరి గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ దారా శ్రీనివాస్ సర్వే సిబ్బందిని ఆదేశింఆచరు. శనివారం ఫణిగిరి గ్రామంలో మహాల క్ష్మి సబ్సిడీ గ్యాస్ కనెక్షన్ కోసం జరుగుతున్న డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి ఇంటికి తప్పనిసరిగా వెళ్లి సరైన సమాచారం ఆన్లైన్ చేయాలని, తప్పుగు నమోదు చేస్తే లబ్ధిదారులకు నష్టం జరుగుతుందని, జాగ్రత్తగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్‌లు పంచాయతీ కార్యదర్శి జోగునూరి జిందగిరి, అంగన్వాడీ రజిత, ఆశా వర్కర్ నాగలక్ష్మి, జీపీ సిబ్బంది వీరాచారి, మైనర్ అల్లయ్య, గోరేపాష, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలిక అప్పగింత

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



ఇంటి నుండి తప్పిపోయి ట్రాఫిక్ పోలీసుల వద్దకు చేరిన బాలిక తల్లిదండ్రులను గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు శనివారం బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్ తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంకాలనీకి చెందిన సతీష్ కుమార్తె శ్రీజ(4) వీధుల్లో అడుకుంటూ తప్పియి టాచ్చాదుతున్నట్లు ట్రాఫిక్ విధుల్లో ఉన్న ఎస్ఐ మోహన్‌బాబుయాదవ్, హోంగార్డ్ కోడిరెక్క కిరణ్‌కుమార్‌లు గుర్తించారు. స్థానికుల, అటో వాలాల సాయంతో అచూకీ తెలుసుకొని పోలీసులు వారి తాతకు అప్పగించారు. సహకరించిన అటో డ్రైవర్లు మహేష్, ప్రతాప్‌లను ఎస్ఐ అభినందించారు.

# నల్లగొండ సభను విజయవంతం చేయాలి

### .మాజి ఎమ్మెల్యే భగత్ కుమార్

*త్రిపురారం,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

కృష్ణా జలాలో తెలంగాణ వాటాను కాపాడుకునేందుకు బారాస తమ పోరాటం కొనసాగిస్తుందని మాజి ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన చలో నల్లగొండ సన్నాహక సమావేశంలో సహచర మాజి ఎమ్మెల్యే జాజుల సురేందర్, ట్రైకార్ మాజి చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 13న నల్లగొండలో మాజి ముఖ్యమంత్రి,బారాస అధ్యక్షులు కెసిఆర్ హాజరవుతున్న బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ కార్యదర్శి పామోజు వెంకటాచారి, తాజా మాజి సర్పంచ్‌లు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,సుశీల్ నాయక్, మద్దూరు శ్రీనివాస్, చిమట మట్టయ్య,



ఏఎంసి మాజి చైర్మన్ కామర్ల జానయ్య, మండల పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు మాద ధనలక్ష్మి, దస్తగిరి, సైదులు, నాయకులు జంగిలి శ్రీనివాస్, రాజారామ్‌సింగ్, యాదయ్య, వెంకన్న, వెంకట్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

# భాస్కర్ నాయక్‌కు ఘన సన్మానం

*త్రిపురారం,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



అఖిల భారత బంజారా సేవా సంఘం(ఏఐబిఎస్ఎస్) నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షులుగ ఎంపికైన సీనియర్ బంజారా సేవా సంఘం నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్‌ను శనివారం సంఘ నాయకులు,సంఘ ఉద్యోగులు,సంఘం ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు,అభిమానులు ఘనంగా సన్మానించారు. స్థానిక రైతు వేదికలో సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన సభలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచందర్ నాయక్, సంఘం రాష్ట్ర నాయకులు బాబురావు నాయక్, డాక్టర్ రవి నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు సక్రు నాయక్‌ల ఆధ్వర్యంలో పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా రామచందర్ నాయక్ మాట్లాడుతూ బంజారాల సంఘటిత అభ్యున్నతికి ,అభివృద్ధికి రాజకీయాలకతీతంగా సంఘ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలన్నారు. అనంతరం సన్మాన గ్రహీత భాస్కర్ నాయక్ మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. సంతుసేవాలాల్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతోపాటు ఐచ్ఛిక సెలవు ప్రకటించి,బంజారా భాష గోర్ బోలిని రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం ప్రతినిధులు,నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో : ఏఐబిఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమితులైన మండలంలోని వస్రాం తండా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్‌ను ఎంపిపి అనుముల పాండమ్మ,జెడ్పీటిసి ధనావత్ భారతిలతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ధనావత్ పద్మ, జవహర్‌లాల్ ,చంటి, శివాజి ,తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు

### డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ కోటాచలం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధులపై జిల్లావ్యాప్తంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం తెలియజేశారు. స్థానిక ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో ఇటీవల జ్వరాలతో బాధపడుతున్న వారి రక్త నమూనాలను టీ హబ్ సూర్యపేట ల్యాబ్ నందు పరీక్షించగా 17మంది దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి చికిత్స అందించడం జరిగిందని, వారంతా కోలుకున్నట్లు సర్వారం గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందని సత్వరం చర్యలు తీసుకోవలసిందిగా స్థానిక అధికా రులకు ఆదేశించినట్లు తెలిపారు. నీరు నిల్వ ప్రాంతాల్లో దోమలు అవాసాన్ని ఏర్పరుచుకొని ఒక్కొక్క దోమ 3,000ల గుడ్లను పెడుతుందని తద్వారా డెంగ్యు, చికె న్ గున్యా, మలేరియావంటి వా ్యధులు సంభవిస్తాయని కావున ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వలేకుండా



చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్లఅవగాహన కల్పించేందుకు గ్రామ గ్రామాన పంచాయితీరాజ్, మున్సి పల్ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు, సె ్పషల్ శానిటేషన్ డ్రైవ్, డ్రైడే దోమలనిర్మూలన కార్య క్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్యగౌడ్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో పాల్గొనాలి

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బ ంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు శీలం శ్రీను, వ్య.కా.సంఘం జిల్లా అధ్యక్షుడు పోసనబోయిన హుస్సే న్‌లు అన్నారు. సమ్మెను జయప్రదం చేయాలని శనివారం హుజూర్‌నగర్ మండలం కరక్కాయలగూడెంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సతీష్‌కు సమ్మె నోటీస్ ఇచ్చారు. గ్రామ పంచాయితీ కార్మికులను కలిసి సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు శీలం శ్రీను, పోసనబోయిన హుస్సే న్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు అయోధ్యలో రామాలయం ముందుకు తీసుకువచి ్చ రాముడిని రాజకీయాల్లోకి లాగి మతంపేరిట ఓట్లు దండుకోవాలని చూస్తుందని ఆయన విమర్శించారు. కే ంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక స్కీం



వర్కర్స్ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరుగు జాతీయ కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బ ందకార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, విఏవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయితీ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్య క్రమంలో రైతుసంఘం నాయకులు చింతకుంట్ల వీరయ్య, గ్రామపంచాయితీవర్కర్లు కష్టాల నాగరాజు, పుల్లయ ్య,సత్యనారాయణ, నాగేశ్వరరావు, రమణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణి

*మోతె,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని బుర్కచర్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 50మంది విద్యార్థులకు శనివారం ధానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోల్‌తండా ప్రధానోపాధ్యాయులు సంకర సురేష్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకన్న, సిహెచ్ సింహాద్రి, ఎన్.రాము, ఎండి మజీద్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ సంతు సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

*పెన్‌పహాడ్,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ నాయక్ మాట్లాడుతూ ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే శ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతిని రాష్ట్రప్రభుత్వం ఉపాద్యా, అన్ని ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న బంజారా ఉద్యోగులకు ఒకరోజు సెలవు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణ సందీప్, ఏఈవోలు మనోజ్, సంధ్య,పంచాయతీ కార్యదర్శి శివకుమార్, రమేష్ నాయక్, రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం కమిటి ఎన్నిక

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ తాలుకా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ఎని ్నక ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న వెంకటేశ్వర్లు, కార్యదర్శి పడిసిరి పుల్లయ ్య ఆధ్వర్యంలో శనివారం జరిగింది. హుజూర్‌నగర్ తాలుకా డివిజన్ అధ్యక్ష ుడిగా నందిగామ వెంకన్న, కార్యదర్శిగా ఎర్రగొర్ల నరసింహా, కోశాధికారిగా జి.కోటేష్, కార్యవర్గ సభ్యులుగా ఎం.మంగయ్య, వీరబాబు, నాగులు,మీరా, కాశయ్య, సైదులు తదితరులను ఎన్నుకున్నారు.

# కేసీఆర్ సభను విజయవంతం చేయండి

**-బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలి**

**-ఆలేరు బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, ఏఎంసీ డైరెక్టర్ కుండే సంపత్**

*ఆలేరు ప్రభాతవార్త:*

ఈనెల 13న సాయంత్రం 3 గంటలకు నల్లగొండ పట్టణంలో జరగనున్న కృష్ణా నది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం భారత రాష్ట్ర సమతి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఎంసి డైరెక్టర్ కుండే సంపత్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన



సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు బహిరంగ సభకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ పట్టణ సెక్రెటరీ జెనరల్ జింకల భరత్, బహదూర్ పేట యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, మాధవ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.




## ఆలేరులో ఘనంగా రామంచ భరత్ జన్మదిన వేడుకలు

*ఆలేరు ప్రభాతవార్త:*



ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు రామంచ భరత్ జన్మదిన వేడుకలు శనివారం ఆలేరులో ఆత్మీయులు మద్యన ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వాగ్గేయకారుడు, కవి, రచయిత యోచన మాట్లాడుతూ.. ఉద్యమాలకు, కవులకు, కళాకారులకు పుట్టినిల్లు ఆయిన ఆలేరులో భరత్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం, మరువురాని రోజుగా మిగిలిపోతుందన్నారు. సామాజిక స్పృహతో ముందుకు పోతూ, సమాజ ప్రగతికి మార్గాలు వేయాలన్నారు. ఈ వేడుకల్లో ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహనరావు, మాతృక టీవీ రాజు, ఖుర్షీద్ పాషా, ఏర్రోజు రాజు, బోడ శ్రీకాంత్, పర్రే రమేష్, సుంచు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పనితీరు భేష్

**కిడ్నాప్ కేసును ఛేదించి బాలుడి అప్పగించిన పోలీసులు**

*వలిగొండ ప్రభాతవార్త:*



కిడ్నాప్ కేసును చేధించిన భువనగిరి పోలీసులు శనివారం బాలుడిని వారి తల్లిదండ్రులకు అప న్నాయి. నాలుగు రోజుల క్రితం సిద్ధరాములు అనే చిన్నారి కిడ్నాప్ అయ్యాడు. బీబీనగర్ మండలం గుర్రా లదండికి చెందిన బానోతు మోహన్, రాయగిరికి చెందిన పాల్యా విజయ, ఒరుగంటి శమంత ముగ్గురు కలిసి బాబును కిడ్నాప్ చేశారు. మూడు బృందాలతో కలిసి కేసును చేధించిన పోలీసులు బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.

## రజక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

ఆత్మకూరు ఆదర్శ రజక సహకార సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎలిమినేటి మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎఎలిమినేటి నరేష్, ప్రధాన కార్యదర్శిగా పైళ్ళ ప్రశాంత్, కోశాధికారిగా ఆంబోజు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా వెల్మకన్నె స్వామి, కార్యవర్గ సభ్యులుగా బాసాని రాములు, ఎలిమినేటి సత్తయ్య, ఎలిమినేటి వెంకటేష్, వెల్మకన్నె ప్రశాంత్, పైళ్ల కిష్టయ్య, ఎలిమినేటి సత్తయ్యలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాతా మాజీ అధ్యక్షులు వెల్మకన్నె సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు ఎలిమినేటి బుచ్చయ్య, ఎలిమినేటి నరసింహ, రజక సంఘం పెద్దలు, రజక సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమిటీ సిఫారసులను పూర్తిగా అమలు చేసినప్పుడే వారికి నిజమైన నివాళ్లు

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామి నాదన్‌కి భారతరత్న ఇవ్వడం సంతోషం అని, కానీ స్వామినాధన్ కమిటీ సిఫారసులను పూర్తిగా అమలు చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అని రైతు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిలు కోటా రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు అన్నారు. ఈనెల 16వ తేదీన జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని రైతు సంఘం కరపత్రాలను శనివారం విడుదల చేశారు. 16వ తేదీన జరిగే గ్రామీణ బందును సమ్మెను రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని బందు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, రైతులు రామ్ రెడ్డి, బాల మల్లేష్, సత్తిరెడ్డి పెద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, యాదయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కొల్లూరు గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం కొల్లూరు గ్రామంలో రూ.15లక్షలతో ఎన్ఆర్‌జిఎస్ నిధులతో బీసీ కాలనీలో సీసీ రోడ్లును ప్రారంభోత్సవం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం ప్రత్యేక అధికారికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ కోటగిరి జయ్యమ్మ, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య, వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమూద్, మస్తాన్, కోటగిరి శ్రీధర్, గ్యాదపాక దీప తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

*వలిగొండ ప్రభాతవార్త:*

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సంగెం, నాగారం, లోతుకుంట, నర్సాయిగూడెం, ఆర్రుర్, మత్స్యగిరి గుట్ట వద్ద, వేములకొండ, ఎం తుర్కపల్లి, రెడ్లరేపాక, టేకులసోమారంలో గ్రామాలలో 2 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, గోకారలో ఎమ్మెల్సీ సిడిపి నిధులు 13 లక్షల 50 వేలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సీపీఆర్ ద్వారా మహిళా ప్రాణాలు కాపాడిన ఎస్ఐ మహేందర్ లాల్

*వలిగొండ ప్రభాతవార్త:*



బస్సు గురించి నిలుచున్న భువనగిరి మండలం మన్నేవారిపంపు గ్రామానికి చెందిన బోయిని వెంకటయ్య భర్త నర్సింహకు హాట్ స్టాక్ వచ్చి పడిపోగా అటునుంచి వెళుతున్న స్థానిక ఎస్ఐ డి.మహేందర్ లాల్ మహిళకు సీపీఆర్ నిర్వహించి, ప్రాణాలు కాపాడి స్థానిక రెణుకాదేవి ఆసుపత్రికి పోలీస్ వాహనంలోతరలించిమానవతా వ్నిచాట ుకున్నారు.

## ఫోటోగ్రాఫీలో రోజురోజుకు మారుతున్న టెక్నాలజీ

**-జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి**

*రాజాపేట ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నెలవారి మీటింగ్‌లో భాగంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల సంఘ అధ్యక్షులు బిర్రు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీలో మారుతున్న టెక్నాలజీ గురించి అలాగే రూ.10, రూ.100 కుటుంబ భరోసా పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డికాడి రాము, జిల్లా సభ్యులు బిర్రు సురేష్, పెంట రాజు, రాజాపేట మండల అధ్యక్షుడు బిర్రు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పదీరు పాండు, కోశాధికారి శ్రీను, కుటుంబ భరోసా ఇన్చార్జి పెంట రామకృష్ణ, సీనియర్ ఫోటోగ్రాఫర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల పనులను ప్రారంబించిన పంచాయతీ రాజ్ ఏఈ

*గుండాల ప్రభాతవార్త:*

మండలంఓలని అంబాల గ్రామానికి ఉపాధి హామీ పథకంలో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను పంచాయతీరాజ్ ఏఈ దామోదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన ఎంజిఎన్ఆర్ఈజీఎస్ పథకంలో మంజూరైన సీసీ రోడ్లను సకాలంలో పూర్తి చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, నర్రముల బాలయ్య, సురేష్, మజ్జిగ బాష, లోడే మధు, జోగు రమేష్, ఎలక రాజు, పైళ్ల సత్తయ్య, ఆకుల ఆంజనేయులు, యాదయ్య పాల్గొన్నారు.



## శివస్వాములకు అన్నదానం

*ఆత్మకూర్,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శివాలయంలో దీక్షలో ఉన్న శివ స్వాములకు శనివారం మేడి ఫౌండేషన్ చైర్మన్ మేడి కృష్ణ అన్నప్రసాద వితరణ చేశారు.అంతకుముందు శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం తమ పూర్వజన్మ సుకృతం అని, తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నగిరే పర్వతాలు, పండు శీను, బొడ్డు మన్సూర్ పాపులు, జలగం మల్లయ్య ఉపేందర్, శ్రీశైలం, సందీప్, నరేష్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు

# రామాపురం రోడ్డులో డ్రైనేజీ గుంతను పూడ్చాలి

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురం రోడ్డులో మురుగు కాల్వల నిర్మాణం కోసం తీసిన గుంత నెలల తరబడి పూడ్చకపోవడంతో ప్రజలు ఇబ్బందులకుగురవుతున్నారని వెంటనే పూర్తి చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి కోరారు. శనివారం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో రామాపురం రోడ్డులో మురికి కాలువకోసం రోడ్డు తవ్వి పనిచేయకుండా వదిలేసిన డ్రైనేజీ గుంతను సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డుకు అడ్డంగా గుంతనుతీసి నెలరోజులు దాటినా సంబంధిత కాంట్రాక్టర్ పని మొదలు పెట్టకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులపాలవుతున్నారని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఒక వ్యక్తి గుంతలో పడి ప్రమాదం జరిగినా కూడా మళ్లీ అదేవిధంగా గుంత తీసి పనిచేయకుండా పనిచేయకుండా వదిలేయడం జరిగిందని సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, కార్యదర్శి రాజేష్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్లనరేందర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు ఏమిరెడ్డి శంకర్‌రెడ్డి, కాలం నాగయ్య, కాల్వ సైదులు, ఎడవెల్లి సైదిరెడ్డి, వెన్నం సురేష్, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.



## ముమ్మరంగా గ్యాస్ సబ్సిడి యాప్ పరిశీలన

*మేళ్లచెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

మండలంలోని 14 గ్రామపంచాయితీలలో శనివారం గ్యాస్ సబ్సిడి వెరిఫికేషన్ యాప్ పరిశీలన కార్య క్రమం ముమ్మరంగా సాగుతుంది. 14 గ్రామపంచాయితీల పరిధిలో 5,601 మంది గ్యాస్ సబ్సిడి లబ్ధిదారుల ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు, గ్యాస్ ఏజెన్సీ కార్డులు పరిశీలించి నమోదు చేయవలసి ఉండగా సుమారుగా 3,500 మంది లబ్దిదారుల ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు, గ్యాస్ ఏజెన్సీ సర్టిఫికెట్ల నెంబర్‌లను పరిశీలించి యాప్‌లో నమోదు చేశారు. ఈ కార్య క్రమాలలో ఎంపిడివోమహ్మద్ ఇసాక్ హుస్సేన్, మండల స్పెషల్ ఆఫీసర్ ఎన్.శ్రీధర్, కందుల వీరయ్య, కనిశెట్టి నాగేంద్రబాబుతోపాటు అన్ని గ్రామపంచాయితీల కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# 16న దేశవ్యాప్త సమ్మెని విజయవంతం చేయాలి

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా రైతు కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలపై ఈనెల 16న జరిగే భారతదేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్‌లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన ంలో అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మీనర సింహా రావుకు శని వారం రైస్ మిల్లు డ్రైవర్లు నోటీస్ ఇచ్చిన సందర్భంగా రోషపతి మాట్లాడుతూ అనేక పోరాటాలు చేసి సాధి ంచుకున్న కా ర్మికుల హక్కులను రద్దు చేసి 4 లేబర్‌కో డ్‌లుగా చేసిన జివోను తక్షణమే రద్దు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, పేద మధ్యతరగతి రైతుల కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 ఏళ్లు పైబడిన రైతులందరికీ పెన్షన్ చెల్లించాలని, ప్రభుత్వరంగ సంస్థలన్నీ వాటాలను అమ్మడం, ప్రైవేట్‌పరం చేయడం తక్షణమే ఆపాలని, తెలంగాణ రాష్ట్రంలో కాలపరిమితి ముగిసిన అన్ని షెడ్యూల్ పరిశ్రమలలో వెంటనే కనీస వేతనం జివోనుప్రకటించి అమలు చేయాలని, అర్హులైన రైస్ మిల్లు కార్మికులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని తదితర 26 డిమాండ్లతో దేశవ్యాప్తంగా జరిగే సమ్మె,బంద్‌ను విజయవంతం చేయుటకు రైతులు, కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు, అన్ని స్వచ్ఛంద సంస్థలు, బంద్‌కు సహకరించి విజయవంతానికి కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ కోటేశ్వరరావు, రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష, కార్య దర్శులు గుండెబోయిన వెంకన్న, మామిడి వీరబాబు, రాష్ట్ర బి సి సెల్ నాయకుడు చల్లా వంశీ, నాగరాజు, రమేష్, రామయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మె నోటీస్ అందజేత

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

ఫిబ్రవరి 16న అఖిలపక్ష కార్మిక సంఘాలు నిర్వహించనున్న గ్రామీణ భారత్ బంద్ పురస్కరించుకొని శనివారం హుజూర్‌నగర్‌లో ఏఐటియుసి, అన్ని కార్మిక అనుబంధ సంఘాలు, హుజూర్‌నగర్ మార్కెట్ యార్డ్ కార్యదర్శి నవీన్, సివిల్ సప్లయ్ గోదాం ఇంఛార్జ్ నబి, షిర్డీసాయి గోదాం మేనేజ్‌మెంట్ గజ్జి ప్రభాకర్‌కు లోకల్‌రైస్ మిల్ యాజమాన్యం కామిశెట్టి శేషగిరిరావు, కొర్లకుంట వెంకటేశ్వరరావు, చిన్నం శ్రీనివాస్, ముత్తినేని వెంకటేశ్వరరావు, నెక్కంటి రాజు, వెంకటేశ్వరరావు, సామిల్ యాజమాన్య ం ఎస్‌కె.చినబాబులకు సమ్మె నోటీస్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలు నిరసిస్తూ సమ్మె చేయడం జరుగుతుందన్నారు. బ్రిటిష్ కాలంలోనే కార్మికులు పోరాటాలతో 44 కార్మిక చట్టాలను, హక్కులను సాధించుకున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత ్వం 44 కార్మిక చట్టాలను సవరణచేసి నాలుగుగా మార్చి శ్రమ దోపిడికీ గురి చేస్తుందని అందుకే దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఈనెల 16వ తేదీన దేశ వ్యాప్త సమ్మెకు పెద్ద ఎత్తున పిలుపునివ్వటం జరిగిందని తెలిపారు. ఈ సమ్మెలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు, పానుగోతు గోపి. నక్క వెంకటేశ్వర్లు, దారా వీరస్వామి, లింగం ధనమూర్తి, రామిశెట్టి శ్రీను, ఈశ్వరచారి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




# హుజూర్ నగర్ వార్త

## వృద్ధాశ్రమంలో బియ్యం పంపిణీ

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేరేడుచర్ల పట్టణ మహిళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి హరిప్రసాద్‌ల అల్లుడు రాచర్ల సతీష్ పుట్టిన రోజు సందర్భంగాశనివారం స్థానిక మున్సిపాల్టీ సమీపంలో గల వృద్ధాశ్రమంలో బియ్యం, పండ్లు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, గరిణె అరుణకుమారి, పట్టణ మహిళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, పట్టణ అధ్యక్షుడు పాల్వాయి రమేష్, పట్టణ మహిళ కోశాధికారి గరిణె రాధిక, వాసవిక్లబ్ మాజీ అధ్యక్షుడు ఊటుకూరి నటరాజ్, మాజీ కోశాధికారి గజ్జల కోటేశ్వరరావు, వనితా క్లబ్ మాజీ కోశాధికారి ఈగ భాగ్యలక్ష్మి,కట్టమూరి విజయ, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన మహాసౌరయాగం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం గణపతి అర్చనలు, హోమంతో, పుణ్యాహవచనంతో మహాసౌరయాగ మహోత్సవ కార్య క్రమాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సాంఋగోపాలశర్మ, ఎ ాయిశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు ధర్మకర్తల కొరకు 19వ తేదిలోపులో దరఖాస్తులు ఇవ్వాలి

*మేళ్లచెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం జరిగిన సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడు తూ ఆలయ ధర్మకర్తల కమిటి పాలకవర్గం నియామకం కొరకు ధర్మకర్తలుగా సేవా బాధ్యతలు నిర్వహించే శ్రద్ద ఆసక్తి గలవారు ఈనెల 19వ తేదిలోపులో దేవాదాయ ధర్మాదాయశాఖ నల్లగొండ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈసమావేశంలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నరిసింహారెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, తిరునాళ్ల జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డిఏఓ



**శాలిగౌరారం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :**
జిల్లా వ్యవసాయధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ శాలిగౌరారం మండలంలోని ఎరువుల దుకాణాలను శనివారం తనిఖీ చేయడం జరిగింది. ఎరువుల దుకాణం యజమానులంతా తమారి దుకాణంలోని ఎరువులను ఈ పాస్ మెషిన్ ద్వారానే అమ్మకాలను జరపాలని, అదేవిధంగా ఎ పాస్ మెషిన్ యొక్క నిలువులను ఫిజికల్ స్టాక్స్ సరిచూసుకొనవలెనని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మకాలు జరపాలని, ఎవరులు డీలర్లకు ఆదేశించారు. ఎరువులు, పురుగు మందులు,విత్తనాల విక్రయాలు వ్యాపారులు నిబంధనలు పాటించాలని, రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులు తప్పకుండా రశీదులు పొందాలని సూచించారు. క్రమం తప్పకుండా వ్యాపారులు తమ లైసెన్స్‌లను పునరుద్ధరించుకోవాలని, ఎరువులకు కృత్రిమ కొరత సృష్టించిన, అధిక ధరలకు విక్రయించిన, అవసరం లేని వాటిని అదనంగా రైతులకు అంటగట్టినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి సౌమ్య శృతి, ఏఈఓస్ శ్రావణ్‌కుమార్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ దేశానికి చేసింది శూన్యం

## -కేంద్రంలో కాంగ్రెస్‌కే అధికారం
## -చామల కిరణ్ కుమార్ రెడ్డి

**శాలిగౌరారం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :**
ప్రధాని మోడీ పదేళ్ల కాలంలో కాంగ్రెస్ విమర్శించడం తప్ప దేశానికి చేసింది శూన్యమని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శాలిగౌరారంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు జోగు మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మల్లయ్య కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వందేళ్లైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశంలో పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఎంతో కృషి చేసిందని, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. దేశంలో రాబోయే ఎన్నికల్లో 350 పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోడీ తాను దేశానికి ఏమి చేస్తానో చెప్పకుండా నెహ్రూ, ఇందిరా గాంధీ నాయకత్వాన్ని, రాహుల్ యాత్రను విమర్శించడం అవివేకమన్నారు. పేద ప్రజల సగటు ఆధాయాన్ని తుంగలో తొక్కి అదాని, అంబానీలను ప్రోత్సహిస్తున్న మోడీ ఈ ఎన్నికలో ఓడిపోవయడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలను చిత్తశుద్ధితో చేపట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని, తనకు భువనగిరి ఎంపీ టికెట్‌కు కోమటిరెడ్డి బ్రదర్స్ అన్ని విధాలుగా సహకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర రణీల యాదిగిరి, పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఎర్ర చైతన్య, నాయకులు సిఎం రెడ్డి, చింత ధనుంజయ్, పెరుమాండ్ల నరేష్, లోడంగి మహేష్, ఎంపీటీసీలు జోగు సైదమ్మ శ్రీనివఆస్, నోముల జనార్ధన్, నక్క శంకరమ్మ, మాజీ సర్పంచులు షేక్ ఇంతియాజ్ అహ్మద్, అల్లి సైదులు, వేణుగోపాల్ రెడ్డి, పుల్లూరి దేవేందర్, బొడ్డు నగేష్, బొల్లికొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలో నల్గొండ పోస్టర్ ఆవిష్కరణ

**అడ్డగూడూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :**
కెఆర్ఎంబికి కృష్ణానది ప్రాజెక్టు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ నల్గొండ జిల్లా కేంద్రంలో ఈనెల 13న బీఆర్ఎస్ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఛలో నల్గొండ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో కృష్ణానది పరీవాహక ప్రాంతానికి జరుగనున్న నష్టంపై ప్రజలకు వివరించడమే లక్ష్యంగా నిర్వహించనున్న సభకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎంపీటీసీ కోఆప్షన్ సభ్యులు ఆంటోని, మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి, నాయకులు వడకాల రణదీప్ రెడ్డి, గూడెపు పరమేష్, బాలెంల అరవింద్, పయ్యావుల రమేష్, దాసరి బాలరాజు, బైరెడ్డి నర్సిరెడ్డి, సోమిరెడ్డి, గజ్జల రవి, పయ్యావుల రమేష్, పూజారి సైదులు, గుడెపు నరేష్, పోల్లేపాక ఆబ్బులు, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.



# నరసన్న భీమా కుటుంబానికి ధీమా

**మోత్కూర్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :**
మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ స్థాపించిన లక్ష్మీనరసింహస్వామి ప్రమాద బీమా(నరసన్న భీమా) నమోదు కార్యక్రమం శనివారం మోత్కూర్ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందని బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం అన్ని వర్గాల ప్రజలు ప్రమాదకరమైన వృత్తులు చేసేవారు సద్వినియోగం చేసుకోగలరని, ఈ భీమా రుసుము సంవత్సరముకు రూ.150 మాత్రమే ఈ యొక్క భీమాను పార్టీలకతీతంగా నమోదు చేయించుకోవాలని అన్నారు. వయసు 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల ఉన్నవాళ్లు అర్హులు అని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.5లక్షలు బీమా కల్పించబడును అని, పాక్షికంగా ప్రమాదము జరిగితే రూ.2.5లక్షలు చెల్లించబడును అని తెలిపారు. ఈ అవకాశాన్ని మోత్కూర్ మున్సిపాలిటి, చుట్టుపక్కల గ్రామాల వారు కూడా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు దొంతి నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, విశ్వహిందూ పరిషత్ నాయకులు జక్క మోహన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సజ్జనం మనోహర్, నాయకులు ముత్తినేని తిరుమలేశు, చేకూరి మల్లేష్, టంగుటూరి వెంకన్న, వేముల దశరథ, సందీప్, పాండు తదితరులు పాల్గొన్నారు.






# మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన

**పాలకీడు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లుపాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్, జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌లు అన్నారు. శనివారం పాలకీడు మండలం గుండ్లపహాడ్ గ్రామంలో రూ.5లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మండలంలో గ్రామాల అభివృద్ధిఎన్ఆర్ఈజిఎస్ నుండి రూ.1.90 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండల ప్రజలపక్షాన మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకోఆప్షన్ సభ్యుడు మహ్మద్ వాజిద్, మలమంటి వీరనారాయణ, ముండ్ల మట్టయ్య, గోనె వీరబాబు, దొంతగాని కోటేశ్వరరావు, షేక్ ఇస్మాయిల్, భూక్యా దర్గా, షేక్ చోటి, జాల నాగయ్య, అమరారపు అనిల్, అమరారపు జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# మండలం నూతన ఎస్సైగా ఐలయ్య

**శాలిగౌరారం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :**



శాలిగౌరారం మండల నూతన ఎస్సైగా ఐలయ్య శనివారం బాధ్యతలను స్వీకరించారు. గత ంలో శాలీగౌరారం ఎస్ఐగా పనిచేసిన ఉప్పల సతీష్ నకిరేకల్‌కు బదిలీ కావడంతో, సూ రాయపేట డిసిసిబిలో పనిచేసిన ఐలయ్యను శాలిగౌరారం ఎస్ఐగా గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం బాధ్యతలను చేపట్టారు. మండల పరిధిలోని ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

# ఎల్ఓసి చెక్ అందజేసిన ఎమ్మెల్యే

**నాగారం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :**



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన సిగ సాహితి పేరు మీద మంజూరైన రూ.1,25,000 ఎల్ఓసీ చెక్కులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదల పాలిట వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, నాతి అశోక్, సిగ లోకేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కల్యాణం





## – కల్యాణానికి భారీగా హాజరైన భక్తులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో మాఘ అమావాస్యను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల (రాముని బండ) కల్యాణ జాతర మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల, వేలాది భక్తుల మధ్య రాముల వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి ఆయా గ్రామాల నుంచి ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు భారీగా హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. 1996-97 ఎస్ఎస్‌సి బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం వచ్చిన అతిథులను ఆలయ కమిటీ నిర్వహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. సీతారాముని కల్యాణ మహోత్సవానికి హాజరైన వారిలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి, జడ్పిటిసి పుర్మాని మంజూల లింగారెడ్డి దంపతులు, మాజీ పవర్ లూమ్ టెక్స్‌టైల్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రాంమోహన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, చిన్న లింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము, కాంగ్రెస్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల పరుశ రాం, బొబ్బల మల్లేశం, గుగ్గిల శ్రీకాంత్, కెటిఆర్ పిఎ గన్ రాజ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దుబ్బాక రమేష్, మాజీ సర్పంచ్ మాట్ల మధు, ఎంపిటిసి వెంకట్ రావు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, ఫ్యాక్స్ డైరెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సతీష్ రెడి , ఆలయ కమిటీ నిర్వహకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

చందుర్తి, ప్రభాతవార్త.

ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియుసి జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ అన్నారు. సమ్మె నోటీసును మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ మోడీ అనుసరిస్తున్న విధానాలకు కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు అంగన్‌వాడీ కార్మికుల లాగా నిత్యవసర సరుకులు ప్రభుత్వమే పంపిణీ చేసి, నెలకు 26వేల వేతనం ఇవ్వాలని అన్నారు. మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు అనుకూలమైన చట్టాలను తీసుకు రావాలని అన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు, రైతు కూలీలు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని, సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వహకులు మర్రి విజయ, లింగంపల్లి లక్ష్మి, భాగ్య, నర్సవ్వ, రాజవ్వ, ఎల్లవ్వ, పిట్టల లక్ష్మి, రేణుక, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీవాణి కళాశాల వార్షికోత్సవ వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



శ్రీవాణి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక సాయిరాం గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ లయన్ డాక్టర్ రేకులపల్లి విజయ మాట్లాడుతూ అబ్దుల్ కలాం చెప్పినట్లు విద్యార్థులు కలలు కని ఆ కలలు సాకారం చేసుకోవడానికి తగినట్లు పట్టుదలతో కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్, డైరెక్టర్ రేకులపల్లి సుష్మా శశాంక మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి కళావాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని అన్నారు. కళాశాల టాపర్లకు, స్టేట్ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ నానా హంగామా చేశారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఇన్స్ ఫైర్ పోటీకి ఎంపికైన బుగ్గ భార్గవి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన బుగ్గ భార్గవి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డు పోటీకి ఎంపికయ్యారు. శనివారం డీఈఓ నారాయణరెడ్డి ఉత్తర్వులను వివరించారు. పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ఏడాది 10వ తరగతి చదివిన బుగ్గ భార్గవి జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డు పోటీకి పాల్గొనగా ఆవు పేడను ఎత్తేసే పరికరం యూనిట్‌ను గైడ్ టీచర్స్ బుస్స రమేష్ వ్యవహరించారు. రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల బుగ్గ భారవిని ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న రాజాపేట కళాశాలలో కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు శాలువాలతో సత్కరించి మిఠాయిని అందజేసి పుష్పగుచ్ఛం అందించారు. ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత పారుపల్లి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఉపాధ్యాయ బృందం బుర్గ భార్గవిని ప్రత్యేకంగా అభినందించారు. రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, ఇతర జర్నలిస్టులు, చీర మహిపాల్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, అన్ని పార్టీల నాయకులు, ఉద్యోగులు అభినందించారు.



# గ్యాస్ కనెక్షన్ దరఖాస్తులపై సమగ్ర సర్వే త్వరగా పూర్తి చేయాలి

-దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు



**పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి10,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన వారికి 500 రూపాయలకు అందించే గ్యాస్ కనెక్షన్ కొరకు ప్రజాపాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వేను త్వరగా పూర్తి చేయాలని దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు అన్నారు,శనివారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో అధికారులతో ముఖ్య సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులలో వివరాలు ప్రతిఇంటికి వెళ్లి తప్పనిసరిగా సేకరించాలని అర్హులందరికి ప్రభుత్వపథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపివో మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఆలకుంట్ల బాలకృష్ణ

నాగారం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఆలకుంట్ల బాలకృష్ణను ఐఎన్‌టియుసి సూర్యపేట జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం ఉత్తర్వులు జారీ శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్ష పదవి స్వీకరించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కార్మిక కుటుంబం నుండి వచ్చిన నన్ను రాష్ట్ర కమిటీ గురించి ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు. గత పదిహేను సంవత్సరాలుగా అనేక మంది కార్మికులను రక్షించటంతో పాటు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలతో ప్రజలకు చేసిన సేవకు తగిన గుర్తింపు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి సుదర్శన్, మహిళా విభాగం అధ్యక్షులు శరణ్యా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్మదా రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మేరావత్ లక్ష్మణ్, బిజినపల్లి మండల అధ్యక్షులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మేడారంలో భక్తులకు ఉచిత దర్శనం కల్పించాలి

**రాజాపేట ప్రభాతవార్త:**రాజాపేట మండలం చిన్న మేడారంకు వచ్చే భక్తులకు ఉచిత దర్శనం కల్పించాలని పలువురు కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. గద్దెల వద్దకు వెళ్లి అమ్మవార్ల దర్శనం చేసుకోవాలంటే ప్రతి ఒక్కరు డబ్బులు చెల్లించాలనే విధానం సరైంది కాదని అభిప్రాయం వెల్లిబుచ్చారు. మాస్ జాతర కావడంతో పేద, సామాన్యులు జాతరకు అధిక సంఖ్యలో వస్తారని, సెంటిమెంటును నిర్వాహకులు క్యాష్ చేసుకోవద్దని కోరారు. మొక్కుల సందర్భంగా బెల్లం, తలనీలాలు ఇతర మొక్కు వస్తువులు సరైన ధరకే విక్రయించేలా నిర్వాహకులు కార్యాలచరణ రూపొందించుకోవాలని అన్నారు. మహిళలు, యువతులు అధికంగా వచ్చే ఈ జాతరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. జాతరను నిర్వహకులు వ్యాపారంగా చూడవద్దని కోరారు. అందుకోసం అనుబంధ అధికారులు చొరవ చూపాలని డబ్బుల పేరుతో తమకు శఠగోపం పెట్టొద్దని భక్తులు కోరారు. లేని పక్షంలో అధికారులపై తమకు అనుమానం వస్తుందని భక్తులు అభిప్రాయం వెలిబుచ్చారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయం లో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భం గా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామా చార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు,భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తారు వేసి... సైడ్ బర్మ్ మరిచారు

### రోడ్డు దిగితే ప్రమాదమే

### జంకుతున్న ద్విచక్ర వాహనదారులు



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మునుగోడు మండలంలోని ఇప్పర్తి నుండి చిట్యాల మండలంలోని మొగిలిదోరి, బోయగుబ్బ, చిన్నకాపర్తి, వెలుర్పగూడెం,ఆరెగూడెం, పెద్దకాపర్తి గ్రామాల మీదుగా రామన్నపేట మండల కేంద్రం వరకు రూ. కోట్లు వెచ్చించి గుత్తేదారు రహదారికి బిటి పునరుద్దరణ పనులు చేపట్టారు. రహదారికి కొత్తగా బిటి పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్నా గుత్తేదారు సైడ్ బర్మ్ వేయడం మరిచారు. దీంతో రహదారి ఎత్తు గతం కంటే కొంతమేర పెరగడంతో వాహనాలు ఎదురెదురుగా వస్తే వెళ్ళడానికి దారిలేక రోడ్డు కిందకు దిగిన ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. ప్రమాదాలు నివారించేందుకు అధికారులు వెంటనే స్పందించి సైడ్‌బర్మ్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు. ఈ విషయంపై ప్రభాతవార్త ఆర్ అండ్ బి ఏఈఈ సంతోష్ కుమార్‌ను వివరణ కోరగా పెండింగ్ పనులను పూర్తి చేయాలని గుత్తేదారులకి రెండు సార్లు నోటీసులు కూడా పంపించాం. కానీ స్పందించడం లేదు. ఉన్నతాధికారులు దృష్టికి కూడా తీసుకెళ్ళాం. మరోసారి గుత్తేదారుడితో మాట్లాడి సైడ్ బర్మ్ వేసేందుకు చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరిస్తాం.

### దాతల సహాయంతో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

గరిడేపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు దాతల సహకారంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లయన్ స్క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదరి శ జిలకర రామస్వామి, మాజీ అధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్‌లు అన్నారు. గరిడేపల్లి మండలం వెలిదండ ప్రభుత్వ పాఠశాలలో లయన్స్‌క్లబ్ పూర్వ విద్యార్థి శౌరిసహాకారంతో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులకు సమాజం ఎపుడు తోడ్పాటునందిస్తుందని తల్లిదండ్రులు సమాజ అకాంక్షలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, స్టేషనరీని ఉచితంగా అందజేశారు. ఈ కార ్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు కె.కనకయ్య, రాయిరాల శౌరి, సివి.రావు, బుచ్చారావు, కెవి.సత్యనారాయణ, కళావతి, సువర్ణ, లక్ష్మయ్య, నాగయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఏకశిలా విగ్రహానికి ఘనంగా అభిషేకాలు



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలోని హనుమాన్ నగర్ పాత బస్తి శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం నాలుగవ రోజు భాగంగా ఉదయం మండప దేవత పూజలు, హోమాలు నిర్వహించారు.18 అడుగుల అభయాంజనేయ స్వామి ఏకశిలా విగ్రహానికి మహస్నాపనమని 36 లలాలతోని, ధాన్యాలతోనిస్వామి వారికి అభిషేకము మహస్నాపనము చేయడం జరిగిందని, సాయంకాలం సూర్య నమస్కారములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే గొప్ప పండితుడు వంటి కాలుపైన నమస్కారం చేసేటటువంటి జక్కయ్య పెళ్లి జగన్నాథ శాస్త్రి ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు చేశారు. హనుమంతుని గురువు సూర్యనారాయణ స్వామి కాబట్టి హనుమంతుడికి ప్రీతిగా సూర్య నమస్కారాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంకాలం నాట్యాచార్యులు, కోలాటం మాస్టర్ తోగోటి రమేష్‌చారి వందమంది మహిళలతో కోలాట ప్రదర్శన కూచిపూడి నృత్యం, అనంతరం ప్రముఖ అధ్యాత్మిక వేత్త కాకునూరి సూర్యనారాయణ మూర్తి చేత ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించారు. ఈనెల 11 తేది ఉదయం 11గంటల 25 నిమిషాలకు యంత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొంటారని పట్టణ ప్రజలందరూ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవులపల్లి నాగరాజుశర్మ ప్రధాన కార్యదర్శి బండారు ప్రసాద్ కోరారు. నాలుగో రోజు నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రిశ్రీనివాస్‌రెడ్డి దంపతులు, దేవాలయ శాశ్వత అధ్యక్షులు వేనేపల్లి లక్ష్మణరావు,అధ్యక్షులు బైరగోని రాజయ్య, ప్రధాన కార్యదర్శి బండారు ప్రసాద్, వీరల్లి చంద్రశేఖర్, ఇటికాల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి బండారు ప్రసాద్, గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ, గార్లపాటి వెంకటయ్య, నన్నూరి రామ్‌రెడ్డి, కోశాధికారి చింత హరిప్రసాద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్‌గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, కార్యదర్శులు గుండెబోయిన వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సతీష్, సిరిబిల్ల యాదగిరి, గుండెబోయిన మల్లయ్య, కౌన్సిలర్ అభిమన్య శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, దేవాలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శిక్షణ సమర్ధవంతంగా ఇవ్వాలి

### నియోజకవర్గాల్లో పటిష్ట శిక్షణ అందించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు



**ప్రభాతవార్త సూర్యాపేట:** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి సమర్ధవంతంగా శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని నియోజకవర్గాల్లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు పూర్తి స్థాయిలో శిక్షణను అందించాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించి రాష్ట్ర అవార్డు పొందడం జరిగిందని, ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ జిల్లా కలెక్టర్‌కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికలు సూర్యాపేట జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించటానికి సహకరించిన ఎస్‌ఎల్‌ఎంటీ, డీఎల్‌ఎంటీ, ఏఎల్‌ఎంటీ ఎన్నికల సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఎల్‌ఎంటీ రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, డీఎల్‌ఎంటీ, ఏఎల్‌ఎంటీ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యలోపంతోనే రోగాల వ్యాప్తి

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం



**గరిడేపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** పారిశుద్ధ్యలోపం వలన రోగాలు వ్యాప్తి చెందుతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం అన్నారు. గత కొన్ని రోజులుగా గరిడేపల్లి మండలం కల్మల్‌చెరు వు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో సర్వారం గ్రామంలో జ్వరం కేసులు నమోదవుతున్న దృష్ట్యా శనివారం ఆయన జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్యగౌడ్‌తో కలసి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటి వరకు 74మందికి రక్తపరీక్షలు నిర్వహించ గా 17 మందికి డెంగ్యు వ్యాధి నిర్ధారణ అయిందని చెప్పారు. గ్రామంలో మురికి నీటి కాలువలను, వాటర్ ట్యాంక్ గేట్‌వాల్‌ను పరిశీలించి డ్రైనేజీలలో త్రాగునీటి పైపులు మురికి కాలువలలో మునిగి ఉండే నీరు కలుషితం అయి కాలువలలో మురికి నీరు ఉండటం నిల్వఉండటం వలన దోమలు వృద్ధి చెంది జ్వరాలు ప్రబలు తున్నాయన్నారు. ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రత, వ్యాధులపై అవగాహన కల్పించాలని వైద్యసిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో జ్వరాలు తగ్గే వరకు వైద్యశిబిరం కొనసాగించాలని వైద్యాధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్‌కుమార్, డాక్టర్ శృతి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్‌శ్రీనివా సరాజు, హెచ్‌ఈవో రామకృష్ణ, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ బాలాజీ, ఏఎన్‌ఎం అనిత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.